RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 24 ఆదివారం 31 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై

# 50శాతం పరిమితి ఎత్తివేత

- అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు
- అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశంలో చర్చ
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది
- బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి
- రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపించామన్నారు
- రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని పేర్కొన్నారు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. పంచాయతీల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితి ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని మరో నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని, ఆ జీవో ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది.కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. - మిగతా 2 లో

## 'గణపతి బప్ప మోరియా రావాలయ్యా యూరియా'



- ఖాళీ యూరియా బ్యాగులతో బీఆర్ఎస్ నేతల ఆందోళన
- పోలీసులు అదుపులో కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్‌రెడ్డి
- రైతులకు ఖాళీ సంచులు ఢిల్లీకి డబ్బులు సంచులు' అంటూ ఆందోళన చేపట్టారు
- అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని బైఠాయించారు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలను అదుపులోకి తీసుకున్నారు

రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయశాఖ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ముందు కూర్చొని ఆందోళనకు దిగారు. 'గణపతి బప్ప మోరియా రావాలయ్యా యూరియా' అంటూ నినాదాలు చేశారు. రైతులకు ఖాళీ సంచులు ఢిల్లీకి డబ్బులు సంచులు' అంటూ ఆందోళన చేపట్టారు. యూరియా - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం




- మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్
- జంట జలాశయాల గేట్లు ఎత్తివేయడంతో మూసీకి పోటెత్తిన వరద
- ముందుజాగ్రత్తగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల నిలిపివేత
- గోల్నాక బ్రిడ్జి మీదుగా వాహనాల మళ్లింపుతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ
- మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- ఉస్మాన్‌సాగర్ నుంచి 4, హిమాయత్‌సాగర్ నుంచి 3 గేట్ల ద్వారా నీటి విడుదల
- భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీసుల నిరంతర నిఘా

## జమ్మూకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడి

# 10మంది మృతి

- జమ్మూకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి
- అందులో తల్లిదండ్రులు సహా ఐదుగురు చిన్న పిల్లలు
- మరో చోట ముగ్గురు మృతి, ఇద్దరు గల్లంతు- కొనసాగుతున్న సహాయక చర్యలు
- వరదల ధాటికి జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారితో సహా పలు ప్రాంతాల్లోని ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి
- పూంఛ్, కిశ్త్‌వాడ్, జమ్మూ, రాంబన్, ఉధంపుర్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది



జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. రియాసి జిల్లా, మహోర్‌లోని మారుమూల గ్రామమైన బద్దర్‌లో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీనితో ఒకే కుటుంబంలోని ఏడుగురు మరణించారు. అందులో తల్లిదండ్రులు సహా ఐదుగురు చిన్న పిల్లలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాంబాన్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, నలుగురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.

**కొట్టుకుపోయిన ఇళ్లు**

'రియాసి జిల్లాలోని బద్దర్ గ్రామంలో కొండ చరియలు విరిగిపడి నివాస భవనంపై పడ్డాయి. దీనితో ఆ భవనం నేలమట్టం అయ్యింది. అందులో చిక్కుకున్న ఏడుగురు మరణించారు. మృతదేహాలను వెలికి తీసేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. భారీ వరదల వల్ల ఈ ప్రాంతంలోని పలు ఇళ్లు కూడా కొట్టుకుపోయాయి, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. వరదల ధాటికి పలువురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక అధికారులను

- మిగతా 2 లో

## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

- ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ
- టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ
- అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం



అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన

## భారత్ దాడికి పాకిస్థాన్ తోకముడిచిందిలా...

- ఆపరేషన్ వివరాలు వెల్లడించిన వాయుసేన అధికారి
- పాకిస్థాన్‌పై జరిపిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలు వెల్లడి
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా వైమానిక దాడులు
- 50 కంటే తక్కువ ఆయుధాలతోనే లక్ష్యం పూర్తి చేశామన్న వాయుసేన
- కేవలం నాలుగు రోజుల దాడులకే కాల్పుల విరమణకు దిగివచ్చిన పాక్
- ఒప్పందం తర్వాత కూడా డ్రోన్లతో పాక్ కవ్వింపు చర్యలు
- రావల్పిండి, సర్గోధా వైమానిక స్థావరాలపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడి




పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ - మిగతా 2 లో

# కుప్పంలో కృష్ణా జలాల సంబరం

- చెరువులో బోటు షికారు చేసిన సీఎం చంద్రబాబు
- కుప్పానికి తొలిసారిగా చేరిన హంద్రీ-నీవా కృష్ణా జలాలు
- కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు విజయవంతంగా చేరిన కృష్ణా జలాలు
- పరమసముద్రం చెరువు వద్ద సంబరాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- బోటులో చెరువును పరిశీలించి, ప్రజలకు అభివాదం చేసిన ముఖ్యమంత్రి
- నియోజకవర్గంలోని 66 చెరువులకు అందనున్న సాగునీరు
- సుమారు 3,200 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం
- హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్లు ప్రయాణించిన కృష్ణమ్మ
- సంప్రదాయ పంచెకట్టులో కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి
- వేదమంత్రోచ్ఛారణల మధ్య పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు
- జై చంద్రబాబు నినాదాలతో మార్మోగిన కుప్పం పరిసరాలు



దశాబ్దాలుగా కుప్పం ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరింది. కరవు నేలగా పేరుపడ్డ ఈ ప్రాంతానికి హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలు తొలిసారిగా తరలిరావడంతో నియోజకవర్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటించి, ప్రజల ఆనందంలో పాలుపంచుకున్నారు. శనివారం కుప్పం చేరుకున్న ముఖ్యమంత్రి, నియోజకవర్గంలోని చివరి భూములకు నీరందించే పరమసముద్రం చెరువు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

- మిగతా 2 లో

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తాం


- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు
- తమ సమస్యలపై వినతిపత్రం అందజేత
- జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి
- సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ
- ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి
- స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని - మిగతా 2 లో

## ట్రంప్ కు ఏమైంది?

- అనారోగ్యంతో బాధపడుతున్నాడంటూ ప్రచారం
- బాహ్య ప్రపంచానికి కనిపించని అమెరికా అధ్యక్షుడు
- ట్రూత్ సోషల్ లో పోస్టులు పెట్టడంతో సరిపెడుతున్న ట్రంప్
- వారాంతంలోనూ అధ్యక్షుడి షెడ్యూల్స్ లేకపోవడంపై అనుమానాలు



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 31 08 2025

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ శాపనార్థాలు చాలించాలి



'విప్లవం..చాలించాలి' అనే పేరుతో, 'మార్క్సిజం' మీద వి.వి.సుబ్రహ్మణ్యం పెట్టిన శాపనార్థాల వ్యాసం (ఆగస్టు 16) చదివాక, దానిమీద కలగజేసుకోడం తప్పనిసరి అనిపించింది నాకు. నా రాత వల్ల వ్యాసకర్తకి ఏదో తెలియాలని కాదు. అటువంటి భ్రమలు లేవు నాకు. మార్క్సిజం గురించి అంతగా తెలియని పాఠకుల కోసమే ఇది! మార్క్సిజంతో పూర్తి ఏకీభావం ఉన్న వ్యక్తిగా ఇది రాస్తున్నాను. ముందుగా, మార్క్సిజం మీద వ్యాసకర్త శాపనార్థాలు వినండి! (1) మార్క్సిజం, "రోగం కన్నా హానికరమైన మందు!", "విషప్రాయమైన ఔషధం!" %-%ఇక్కడ 'రోగమూ', 'మందూ' అనే వాటి గురించి చెపుతాను. ఏ యజమాని అయినా, ఏ పరిశ్రమలో అయినా, పనివాళ్ళ శ్రమ విలువల నించి, దొరికినంత శ్రమ విలువని, 'లాభం' పేరుతో, డబ్బు రూపంలో, తన స్వంత శ్రమ అంటూ లేకుండా, సంపాదించే శ్రమ దోపిడీయే 'రోగం!' దాని గురించి తెలుసుకుని, దాన్ని వ్యతిరేకించి, ఆ దోపిడీనించి పూర్తిగా విముక్తి చెందాలన్నది మార్క్సు బోధన. ఈ బోధననే, వ్యాసకర్త 'హానికరమైన మందు'గా ప్రకటించి, 'శ్రమ దోపిడీ' అనే మాటని మాత్రం తన వ్యాసంలో ఎక్కడా చెప్పలేదు. ఇంకా కొన్ని శాపనార్థాలు వినండి! (2) "మార్క్సిజం ఒక 'వికృత సిద్ధాంతం!" అట! (3) మార్క్సిజం చూపిన దారి, అధోగతికి రహదారి!" అట! (4) "మార్క్సిజం ఒక కుహనా రాజకీయ తార్కిక సిద్ధాంతం!" అట! %-% పెట్టుబడిదారీ శ్రమ దోపిడీని తీసెయ్యాలని చెప్పే మార్క్సిజం మీద ఇలా సాగింది, వ్యాసకర్త శాపనార్థాల చిట్టా!మార్క్సు సిద్ధాంతం మీద ఇలా శాపనార్థాలు పెట్టిన సుబ్రహ్మణ్యాలు ఇతర దేశాలలో కూడా కొందరు కనబడ్డారు గతంలో! మచ్చుకి (1) 'రేమండ్ యారన్' అనే ఫ్రాన్స్ దేశపు సుబ్రహ్మణ్యం ఒకరు! ఇతగాడు, మార్క్సిజాన్ని ఉద్దేశించి, అది 'మేధావుల పాలిట మత్తుమందు' ('ది ఓపియం ఆఫ్ ఇంటలెక్చువల్స్') అనే పేరుతో ఏకంగా ఒక పుస్తకమే రాశాడు. (2) ఇటలీ దేశపు సుబ్రహ్మణ్యం ఇంకొకరు! 'గెటానో మాస్కా' అనే ప్రబుద్ధుడు, 'పాలక వర్గం' ('ది రూలింగ్ క్లాస్') అనే తన పుస్తకంలో (పేజీ%-% 518), మార్క్సు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా రాసిన 'కాపిటల్ పుస్తకంలో ఎంతెంత తప్పులున్నాయో ఇలా చెప్పాడు: 'కాపిటల్ పుస్తకంలో, ప్రతీ పేజీలోనూ వర్గాల మధ్య విధ్వంసకర ద్వేషాన్ని ప్రచారం చేస్తాడు మార్క్సు!' అని ఆరోపించాడు. ఇతర దేశాల సుబ్రహ్మణ్యాల విమర్శల గురించి, నాలుగేళ్ళ కిందట, 'మార్క్సిజం మీద విమర్శలకు జవాబులు' అనే పేరుతో నేను ఒక చిన్న పుస్తకం రాశాను. ఇప్పుడు, మన రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యం చేసిన విమర్శలకి, క్లుప్తంగా నా జవాబులు ఇవీ: (1) "మార్క్సు చెప్పిన విధంగా ఏ ఒక్క చోటా విప్లవం రాలేదు" %-% అని వ్యాసకర్త విమర్శ! మార్క్సు చెప్పిన విధంగా చేశారా విప్లవం రాలేదంటే, చెప్పినట్టు చేస్తేనే కదా, విప్లవం వచ్చేది? కానీ, గతంలో రష్యా, చైనాల్లో జరిగిన విప్లవాలు, ఆ మార్గంలో పడిన కొన్ని తొలి అడుగులు మాత్రమే! శ్రమ దోపిడీ నించీ విముక్తి గురించి చెప్పే మార్క్సిజాన్ని, ఆ దేశాలలోని కమ్యూనిస్టులే, తామే తగినంతగా గ్రహించకపోవడమూబీ దానిని శ్రామిక జనాలలో విస్తారంగా వ్యాప్తి చెయ్యలేకపోవడమూ ప్రధాన కారణం. అంతేగానీ, అది మార్క్సు సిద్ధాంతంలో లోపం కాదు. (2) "చరిత్ర క్రమంలో, ఎవ్వరూ ఆపలేని విధంగా విప్లవం దానంతట అదే వస్తుందని 'మానిఫెస్టోలో' మార్క్సు చెప్పాడని" వ్యాసకర్త నిరాధారమైన వాదన! 'కమ్యూనిస్టు పార్టీ మేనిఫెస్టో'లో ('కార్మికులూ, కమ్యూనిస్టులూ' అన్న చాప్టరులో) చెప్పింది ఏమిటో చూడండి! "కార్మికులు ఒక వర్గంగా రూపొందాలి! బూర్జువా ఆధిపత్యాన్ని కూలదోయాలి! కార్మిక వర్గం రాజకీయ అధికారాన్ని గెలుచుకోవాలి!"... "కార్మికవర్గ విప్లవంలో మొదటి మెట్టు, కార్మిక వర్గం పాలక వర్గం కావడం! బూర్జువా వర్గం నించీ సమస్త పెట్టుబడినీ అంటే, ఉత్పత్తి సాధనాలన్నిటినీ స్వాధీనం చేసుకోవాలి!" %-%ఇది కదా మార్క్సు వాళ్ళు చెప్పింది? మరి, వ్యాసకర్త వక్రీకరించినట్టు, 'విప్లవం దానంతట అదే వస్తుందని' చెప్పిందెక్కడ (3) "పెట్టుబడిదార్లను ద్వేషించినంతగా మార్క్సు ఇంకెవరినీ ద్వేషించలేదేమో!" అని తెగ వాపోతున్నాడు మన వ్యాసకర్త! 'శ్రమదోపిడీ' మీద బతికే వర్గాన్ని ద్వేషించాలా, పూజించాలా (4) "పెట్టుబడుల్ని తీసుకొచ్చి, సంపద సృష్టించి, అభివృద్ధిని సాధించాలనే విధానాన్ని" ఈ వ్యాసకర్త తెగ మెచ్చుకోవడానికి అర్థం ఏమైనా ఉందా? సంపదని సృష్టించేది ఎవరు కార్మికులు! లాభాల రూపంలో ఆ సంపద ఎవరికి అందుతుంది? పెట్టుబడిదారీ వర్గానికి! (5) చివరిగా, వ్యాసకర్త చేసిన ఒక వివేకవంతమైన ఉపదేశం ఉంది. ఏమిటంటే: "పెట్టుబడిదారులూ, కార్మికులూ సమాజ ప్రగతికి అవసరం గనక, ఒకరి వల్ల ఒకరికి అన్యాయం కలగకుండా చేసుకోవాలేగానీ, ఏదో ఒక వర్గాన్ని నిర్మూలించేయడం అవివేకం" అని! ఒకరి వల్ల ఒకరికి అన్యాయమా కార్మికుల వల్ల, యజమానులకు లాభమా, అన్యాయమా యజమాని వల్ల కార్మికులకు అన్యాయం గాక న్యాయమా పెట్టుబడిదారులూ, కార్మికులూ అనే వాళ్ళు, ఒకే రకం వాళు ్ళ కాదు. పెట్టుబడిదారులు 'శ్రమలు' చేయరు. వాళ్ళు కార్మికుల శ్రమలను, 'లాభాల' పేరుతో దోచి బతుకుతారు. ఈ శ్రమ దోపిడీ సమస్యని పరిష్కరించడానికి మార్క్సిజం చెప్పే మార్గం: "సమాజంలో అందరూ, అన్ని రకాల శ్రమలూ శక్తి కొద్దీ చేస్తూ, చేసిన ఉత్పత్తుల్ని అందరూ అవసరం కొద్దీ వాడుకోవాలి" అని! అలా జరిగినప్పుడు, 'పెట్టుబడిదారులు' 'కార్మికులు' అనే విభజనా ఉండదుబీ అసలు వర్గాలనేవే ఉండవు. అందరూ, సమిష్టి, సహకార ఉత్పత్తిదారులుగా (అసోసియేటెడ్ ప్రొడ్యూసర్స్) అయిపోతారు.చివరిగా, వ్యాసకర్తకి, ఆయన వాడిన విశేషణాలే ఉపయోగించి, మార్క్సిజం ఇచ్చే వివేకవంతమైన సలహా ఏమిటంటే: 'హానికరమైన', 'విషప్రాయమైన', 'వికృత', 'కుహనా' పెట్టుబడిదారీ విధానం 'చేత కట్టించుకున్న పుస్తెను', వెంటనే తెంచేసుకోమని! వ్యాసకర్త తేల్చింది, 'విప్లవం చాలించాలి!' అని. కానీ, చాలించవలిసింది, విప్లవ ప్రయత్నాల్ని కాదు. పెట్టుబడిదారీ శాపనార్థాల్ని! పెట్టుబడిదారీ పిల్లి శాపనార్థాలతో, మార్క్సిజం ఉట్టి తెగిపడదు!

# కుప్పంలో కృష్ణా జలాల సంబరం

మొదటిపేజీ తరువాయి అంతకుముందు, కృష్ణా జలాలతో నిండుకుండలా మారిన చెరువును స్థానికుల కోరిక మేరకు ఆయన బోటులో ప్రయాణించి పరిశీలించారు. బోటులో ప్రయాణిస్తూ, ఒడ్డున ఉన్న ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.హంద్రీనీవా జలాల రాకతో కుప్పం నియోజకవర్గంలోని 66 చెరువులను నింపనున్నారు. దీనివల్ల సుమారు 3,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. గత మూడు నాలుగు రోజులుగా కాల్వల ద్వారా వస్తున్న కృష్ణమ్మ నీటిని చూసి స్థానిక ప్రజలు, రైతులు ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. నీటిలో తడుస్తూ, కృష్ణా జలాలకు స్వాగతం పలుకుతూ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వం డమ్మీ గేట్లు పెట్టి తమను మోసం చేసిందని కొందరు స్థానికులు గుర్తుచేసుకున్నారు.సభా ప్రాంగణంలో 1989 నుంచి కుప్పంలో వ్యవసాయం, సాగునీరు, పారిశ్రామిక రంగాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ అధికారులు రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. కుప్పం నీటి కష్టాలు ఎలా తీరాయో ఈ వీడియోలో వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనతో కుప్పంలో సందడి వాతావరణం నెలకొంది.దశాబ్దాలుగా కుప్పం నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరింది. శ్రీశైలం జలాశయం నుంచి బయలుదేరిన కృష్ణా జలాలు, సుమారు 738 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కుప్పం గడ్డను తాకాయి. ఈ చారిత్రక సందర్భానికి గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు భక్తిశ్రద్ధలతో జలహారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి సంప్రదాయ పంచెకట్టులో హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కృష్ణా జలాలకు పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణమ్మకు హారతి ఇచ్చి, రాష్ట్ర ప్రజలకు జలసిరులు అందించాలని ప్రార్థించారు. హంద్రీనీవా కాల్వల విస్తరణ పనులు పూర్తికావడంతో, కుప్పం నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు భూములకు సైతం సాగునీరు అందడంపై స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ చారిత్రక కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ప్రజలు 'జై చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంతో కుప్పం ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

# విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్ లో చర్చిస్తాం



మొదటిపేజీ తరువాయి ఆయన భరోసా ఇచ్చారు.శనివారం నాడు విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు.దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత



మొదటిపేజీ తరువాయి రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని పేర్కొన్నారు. గోశాలలకు సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు అంశంపై కూడా చర్చించామని చెప్పారు.బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని వివరించారు. భవిష్యత్తులో వరదల నియంత్రణం, అప్రమత్తతకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించామన్నారు. 202223 రబీ సీజన్ ధాన్యం సేకరణ, మిల్లింగ్, టెండర్లలో అవకతవకలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి బియ్యం అప్పగించని మిల్లర్లపై తీసుకునే చర్యలపై కూడా చర్చించామన్నారు. సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని అన్నారు.కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం : భారీ వర్షాల వల్ల కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, రహదారుల నష్టం అధికంగా జరిగాయన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో రావాలని అధికారులకు చెప్పామన్నారు. అధికారుల నివేదిక వచ్చాక ప్రజలకు న్యాయం చేయాలని మంత్రివర్గంలో చర్చించామని మంత్రి పొంగులేటి వివరాలను వెల్లడించారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఎంపిక : అలాగే గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కింద కోదండరామ్, అజారుద్దీన్‌ను ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు మంత్రిమండలిలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో సిఫార్సు చేసిన అమేర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు చోటు కల్పించారు.

# 'గణపతి బప్ప మోరియా రావాలయ్యా యూరియా'

మొదటిపేజీ తరువాయి అడిగితే రైతులపై దాడి చేస్తారా, కొడతారా అంటూ ప్రశ్నించారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలను అదుపులోకి తీసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే కొరత : అంతకుముందు మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు బీజేపీ, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకుంటున్నారని ఆరోపించారు. యూరియా పంపిణీ చేతగాకపోతే తప్పుకోవాలని చెప్పారు. యూరియా ఎప్పటిలోపు పంపిణీ చేస్తారో చెప్పకపోతే ఆందోళన విరమించేది లేదన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ తీసుకొని చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో యూరియా కొరత లేదన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే తెలంగాణలో కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రాజకీయాల కోసం రాలేదని, రైతుల కోసం వచ్చామన్నారు. తాము పార్టీ కోసం ఆందోళన చేయడం లేదని, ప్రజలే ఆందోళన చేస్తున్నారి తెలిపారు. కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేశామన్నారు.ఒక్కరోజైనా సమీక్ష చేశారా : యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆందోళనలు చూసైనా ప్రభుత్వం అప్రమత్తం అయ్యి ఉండాల్సిందని సూచించారు. రైతులపై దాడి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వచ్చాయని తెలిపారు. యూరియాపై సీఎం ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు.స్పందించిన మంత్రి తుమ్మల : బీఆర్ఎస్ నేతల యూరియా ఆందోళన కార్యక్రమం ఓ కపట నాటకమంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. అధికారం లేదనే అక్కసుతోనే సచివాలయం వద్ద గులాబీ నేతలు ధర్నా చేశారని మండిపడ్డారు. యూరియా సరఫరా కేంద్ర పరిధిలోని అంశమని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ అంశం గురించి తెలియదా అని ప్రశ్నించిన తుమ్మల రేవంత్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసమని సూటిగా ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యూరియా సరఫరాలో నిర్లక్ష్యంపై కేంద్రాన్ని నిలదీయకుండా తమపై శాపనార్థాలేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసినందుకే యూరియా పంపిస్తున్నారని గుర్తుచేశారు. రైతుల ముసుగులో గులాబీ నేతల ప్రేరేపిత ఉద్యమాలను ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం చేసే నాటకాలను కర్షకులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల ఎద్దేవా చేశారు.

# హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం

మొదటిపేజీ తరువాయి హైదరాబాద్‌లోని జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని మూసీ నదిలోకి విడుదల చేశారు. దీంతో మూసీ ఉగ్రరూపం దాల్చి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా అత్యంత కీలకమైన మూసారాంబాగ్ బ్రిడ్జిని శుక్రవారం ఉదయం అధికారులు మూసివేశారు.బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పాదచారులతో పాటు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వాహనాలను గోల్నాక బ్రిడ్జి మీదుగా మళ్లించడంతో ఆ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. మూసీ నదిలో నీటిమట్టం పెరుగుతున్నందున, దాని పరీవాహక ప్రాంతాలైన కిషన్‌బాగ్, జియాగూడ, మలక్‌పేట, పురానాపూల్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, గోల్నాక, అంబర్‌పేట వంటి అనేక లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆకస్మిక వరదలు వచ్చి నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చాదర్‌ఘాట్‌లోని మూసానగర్, కమల్‌నగర్ నదీ తీర మురికివాడల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.శుక్రవారం రాత్రి విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఉస్మాన్‌సాగర్ జలాశయం నాలుగు గేట్ల ద్వారా 1,304 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తోంది. హిమాయత్‌సాగర్ మూడు గేట్ల ద్వారా 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతోంది. మరోవైపు, చాదర్‌ఘాట్ కాజ్‌వే కింద నుంచి నీరు ప్రవహిస్తున్నప్పటికీ, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేశారు. వర్ష సూచన ఉన్నందున జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు మూసీ పరీవాహక ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.ఏటా వరదలతో మునిగిపోయే మూసారాంబాగ్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారంగా, ప్రభుత్వం సుమారు రూ. 50 కోట్లకు పైగా వ్యయంతో కొత్తగా ఆరు లేన్ల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని గత ఏడాది ప్రారంభించిన విషయం తెలిసిందే.

# ట్రంప్ కు ఏమైంది?

మొదటిపేజీ తరువాయి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనారోగ్యంతో బాధపడుతున్నారని అగ్రరాజ్యంలో ప్రచారం జరుగుతోంది. నిత్యం మీడియాతో టచ్ లో ఉండే ట్రంప్ ఇటీవల ట్రంప్ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం ఈ వార్తలకు ఊతమిస్తోంది. ప్రస్తుతం ట్రంప్ ఏం చెప్పాలనుకున్నా తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' లో పోస్టు చేస్తున్నారు. వారాంతమైన ఆగస్టు 30, 31 తేదీల్లో ట్రంప్ పబ్లిక్ ఈవెంట్లలో పాల్గొనడం లేదని వైట్ హౌస్ వర్గాల సమాచారం. ఈ క్రమంలో ఇటీవల ట్రంప్ చేతిపై గాయాలు కనిపించడంతో సోషల్ మీడియాలో పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మరోవైపు, ఇవన్నీ ఊహాగానాలేనని మరికొందరు చెబుతున్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ట్రంప్ సంపూర్ణ ఆరోగ్యంగానే ఉన్నారని వెల్లడించారు. సెప్టెంబర్ 1న కార్మిక దినోత్సవం నేపథ్యంలో వారాంతంలో బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. ఇక, ట్రంప్ చేతి గాయం నిజమేనని ఆయన వైద్యుడు సీన్ బార్బబెల్లా వెల్లడించారు. అయితే, అదంత తీవ్రమైనది కాదని, ట్రంప్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ




మొదటిపేజీ తరువాయి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది.ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

# జమ్మూకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడి 10మంది మృతి



మొదటిపేజీ తరువాయి బృందాలుగా పంపుతున్నాం' అని అధికారులు తెలిపారు.మరోవైపు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. శని, ఆదివారాల్లో పూంఛ్, కిశ్త్‌వాడ్, జమ్మూ, రాంబన్, ఉధంపుర్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీనితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని అధికారులు కోరారు.జమ్మూకశ్మీర్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి నదులు ఉప్పొంగిపొర్లుతున్నాయి. వరదల ధాటికి జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారితో సహా పలు ప్రాంతాల్లోని ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా ఉధంపుర్ జిల్లాలోని జఖేనీ, చెనాని మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇక్కడ రెండు వేలకుపైగా వాహనాలు నిలిచిపోయాయి.సాధారణంగా ఒక నిర్దిష్ట ప్రాంతంలో తక్కువ వ్యవధిలో భారీగా వర్షం పడడాన్ని క్లౌడ్ బరస్ట్ అని అంటారు. టెక్నికల్?గా చెప్పాలంటే, ఒక ప్రాంతంలో గంటలోపు 100 మి.మీ వర్షపాతం పడితే దానిని క్లౌడ్ బరస్ట్ అని అంటారు. దీని వల్ల కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉంటుంది. దీని వల్ల కొండపై నుంచి భారీ రాళ్లు, చెట్లు కింద జారిపడి, వాటి మార్గంలో ఉన్నవన్నీ నాశనం అవుతాయి.ఆగస్టు 26న రియాసిలోని కాత్రా ప్రాంతంలో వైష్ణోదేవి మందిరం సమీపంలో కొండచరియలు విరిగిపడి దాదాపు 35 మంది చనిపోగా, డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు. దొడా జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకుని నలుగురు మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టు 14న మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలోని చిసోటి గ్రామం వద్ద క్లౌడ్ బరస్ట్ జరిగి 60 మందికి పైగా మరణించగా, వందల మంది గాయపడ్డారు. అనేక మంది గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. జమ్మూకశ్మీర్ సహా, అనేక ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడడం లాంటి ప్రకృతి విపత్తుల వల్ల చాలా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన విషయం తెలిసిందే.

# భారత్ దాడికి పాకిస్థాన్ తోకముడిచిందిలా...




మొదటిపేజీ తరువాయి వెల్లడించారు. కేవలం 50 కంటే తక్కువ ఆయుధాలను ఉపయోగించి పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ ఒప్పం దానికి అంగీకరించేలా చేశామని ఆయన తెలిపారు. మూడు నెలల క్రితం జరిగిన ఈ ఆపరేషన్ వివరాలను ఆయన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్‌లో పంచుకు న్నారు. యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే కానీ, దానిని ముగించడం చాలా కష్టమని తివారీ వ్యాఖ్యానించారు. భారత వాయుసేన ముందు ఎన్నో లక్ష్యాలు ఉన్నప్పటికీ, చివరికి అత్యంత కీలకమైన తొమ్మిదింటిని ఎంచుకుని దాడులు నిర్వహించినట్లు తెలిపారు. "కేవలం 50 లోపు ఆయుధాలతో సంఘర్షణను ముగించగలగడం మాకు అతిపెద్ద విజయం" అని ఆయన అన్నారు. భారత సైన్యానికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఏసీసీఎస్) వల్లే ఒకేసారి దాడి, రక్షణ చర్యలు సమర్థంగా చేపట్టగలిగామని వివరించారు.ఈ ఆపరేషన్ కోసం భారత ప్రభుత్వం తమకు మూడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తివారీ గుర్తుచేశారు. శిక్షాత్మక చర్య కఠినంగా, స్పష్టంగా కనిపించాలని, భవిష్యత్తులో దాడులకు పాల్పడకుండా పాకిస్థాన్‌కు బలమైన సందేశం పంపాలని, ఆపరేషన్ నిర్వహణలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు.నియంత్రణ రేఖ వెంబడి నాలుగు రోజుల పాటు క్షిపణి దాడులు, డ్రోన్ల చొరబాట్లు, ఫిరంగి దాడులతో భారత్ విరుచుకుపడింది. మే 10వ తేదీ తెల్లవారుజామున భారత వైమానిక దళ విమానాలు బ్రహ్మోస్‌ఎ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో రావల్పిండి సమీపంలోని చక్లాలా, పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోధా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ తీవ్రమైన దాడుల తర్వాత పాకిస్థాన్ దిగివచ్చింది. మే 10వ తేదీ సాయంత్రం నుంచి భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో అన్ని సైనిక చర్యలను నిలిపివేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి.అయితే, ఒప్పందం కుదిరిన గంటల వ్యవధిలోనే పాకిస్థాన్ మళ్లీ తన వక్రబుద్ధిని చాటుకుంది. జమ్ముకశ్మీర్, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లోకి పాకిస్థాన్ డ్రోన్లు ప్రవేశించగా, భారత బలగాలు వాటిని అడ్డగించాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించడంపై భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ తీవ్రంగా స్పందించారు. ఈ ఉల్లంఘనలను భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్స్ బిల్లు వెంటనే ఆమోదించాలి

**ఖధిజ్ఞాసి డా ముప్పారం ప్రకాశం రాష్ట్ర కన్వీనర్**



**తెలంగాణ సేన న్యూస్ /సంగారెడ్డి జిల్లా అందోల్ :** నియోజకవర్గంలో బిసి బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జై భారత్ సామాజిక విప్లవ రణభేరి హర్షం.వ్యక్తం చేస్తున్నది. ఎంతో కాలంగా భారతదేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి బీసీ రిజర్వేషన్ బిల్లు ఒక పరిష్కార మార్గమని, అంత ప్రాధాన్యత ఉన్న బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అంటే బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం అని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ వేసి, బిసి ల లెక్కలు 56శాతంగా లెక్కించి, అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపి, అలాగే సత్వర అమలు కోసం ఆర్డినెన్స్ తెచ్చి రాష్ట్ర గవర్నర్ కి పంపడాన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. బిసి బిల్లు అమలు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి నిర్లక్ష్యం చేయడం తగదు. ఏ బిల్లు అయినా మూడు నెలల్లో క్లియర్ చేయాలనీ మన గౌరవ సుప్రీం కోర్టు సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అలసత్వం యావత్ దేశం మొత్తం గమనిస్తూనే విషయాన్ని కేంద్రం గుర్తించాలి.ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ప్రస్తుతం మన దేశం ముందున్నది. నిష్పక్షపాతంగా అన్నీ పార్టీలు ఈ బిసి బిల్లు ఆమోదానికి మద్దతు ఇవ్వాల్సిందే.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పశువులకు సైతం గణాంకాలు కల్గిన దేశంలో, భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నట్టువంటి ఒక సముదాయపు గణాంకాలను చేపట్టకపోవడన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తీవ్రంగా ఖండిస్తూన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి సంక్షేమంపైన శ్రద్ధ చూపకపోవడం ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా జై భారత్ సామాజిక విప్లవ రణభేరి భావిస్తుంది.బీసీ బిల్లు రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజనాల కోసం మరియు రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం కాదని, ఇది కేవలం బీసీల సంక్షేమం కోసం అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని. జైభారత్ సామాజిక విప్లవ రణభేరి డిమాండ్ చేస్తున్నది. ఇక ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి బిల్లును ఆమోదించాలి. బిసి బిల్లును ఆమోదించడం అంటే యావత్ బిసి సమాజ అభివృద్ధిని కాంక్షించడమనే ఏకైక స్పృహతో వ్యవహరించాలని, బీసీ బిల్లు పై ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అది తీవ్రమైన దేశ సమస్యగా మారే ప్రమాదం ఉన్నదని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి హెచ్చరిస్తున్నది...నిరంతర విప్లవాభినందనలతో.

# 4వ రోజు దుబ్బాకలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**కత్తి కార్తిక గౌడ్ అక్క ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**





**తెలంగాణ సేన న్యూస్ /దుబ్బాక:** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించ బడ్డాయి.ఈ సందర్భంగా అక్క బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం భాగంగా కత్తి కార్తిక గౌడ్ అక్క స్వయంగా అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులతో మాట్లాడిన ఆమె, ఉత్సవాల సందర్భంలో అందరికీ శ్రీ సిద్ధి వినాయకుడి ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు. భక్తుల సందోహంతో ప్రాంగణం కళకళలాడగా, ఉత్సవ వాతావరణం మరింత భక్తిమయంగా మారింది.

# మూడవరోజు కొనసాగిన బిఆర్ఎస్ పట్టణ పార్టీ వినాయక మంటపంలో అన్నదానం...





**వేములవాడ, ఆగస్టు 30 ( తెలంగాణ సేన ) :** వేములవాడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేస్తున్న గణేషునీ మండపం వద్ద మూడవరోజు బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం భక్తులకు కొనసాగించారు ఈ కార్యక్రమంలో పాల్గోన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆ వీనాయకుని ఆశిస్సులు పేద ప్రజల వర్గాలకు ఉండాలనీ,ఆధ్యాత్మిక భావనతో పూజలు నిర్వహించి ప్రతి రోజు పూజలు జరుపుతూ ఆందరూ బాగుండాలని కోరుకున్నామని మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,సిరిగిరి చందు,నరాల దేవేందర్,నాయకులు మంతె సందీప్ మహేందర్ యాదవ్,దేవరాజ్,గోపు మధు,మారం మహేశ్ తదితర బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో పని చేయాలి

**శోభాయాత్రల మార్గాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణ తో పాటు,24 గంటల పికెటింగ్ బృందాలు ఏర్పాటు చేయాలి**

**వరదలో చిక్కుకున్న వారికి తక్షణ సహాయం అందించి, లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచాలి**

**సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**





**నిర్మల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగాలని,ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయం అయిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని,ఈ రోజు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని స్థాయి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.శోభాయాత్రల మార్గాల్లో ముందుగానే తనిఖీలు చేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు,కూడళ్లు,నిమజ్జన ఘాట్ల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతిభద్రతల కోసం ప్రతి చోట పికెటింగ్, పెట్రోలింగ్ బృందాలు 24 గంటలు విధుల్లో ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక మార్గాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, వాహనాలు ఎక్కడికక్కడ ఇరుక్కుపోకుండా చూసుకోవాలి" అని సూచించారు. గణేష్ శోభాయాత్ర రూట్లలో డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన శోభాయాత్రలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు, పట్టణాలు జలమయం అయి లోతట్టు ప్రాంతాలు,ఇళ్లు నీటమునిగిపోగా, వాగులు – వంకలు పొంగిపొర్లి రహదారులు దెబ్బతిన్నాయి.ఇంకో రెండు రోజులు కూడా వర్షాల సూచనలు ఉన్న కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా వరదలో చిక్కుకుపోయిన వారికి తక్షణ సహాయం అందించేందుకు, రెస్క్యూ బృందాలను,బృందాలను,లైవ్ జాకెట్లు, రబ్బరు బోట్లు, అందుబాటులో ఉంచి తక్షణ సహాయానికి సన్నద్ధం చేయాల న్నారు.ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ప్రమాదంలో పడకుండా వరద ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, చెరువులు, వాగులు,రోడ్లు దెబ్బతిన్న చోట్ల "రెడ్ ఫ్లాగ్స్" ఏర్పాటు చేసి వాటిని స్పష్టంగా ప్రజలకు తెలియ జేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు, అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

**గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపిన బిఆర్ఎస్ పట్టణ శాఖ**





**వేములవాడ, ఆగస్టు 30 ( తెలంగాణ సేన ) :** వేములవాడ పట్టణ ప్రజలకు మూలవాగు గంగమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మూల వాగు జలకళ సంతరించుకున్న సందర్భంలో ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామని వారు తెలిపారు. ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూలు, పండ్లు, చీర సారెగా అందజేసి పసుపు కుంకుమ నీళ్లలో కలిపి అమ్మవారిని ఆశీర్వదించమని కోరుకున్నారు.ఈ సందర్భంగా జీవకోటికి ప్రాణాధారం నీరే కాబాట్టి ఆటూ రైతాంగానికి పంటలు సంవృద్ధిగా పండాలనీ,ప్రజలంతా సంతోషంగా వీరజిల్లాలని నాయకులు ఆన్నారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు,నరాల శేఖర్,జోగిని శంకర్,ముద్రకోళ వెంకన్న,కందుల క్రాంతికుమార్,కోండ కనకయ్య,నాయకులు నరాల దేవేందర్,ప్రసాద్ రావు,మంతె సందీప్,వాసాల శ్రీనివాస్,ఉమర్,మ్యాకల శ్రీనివాస్,రాకేష్,పందుల శ్రీనివాస్,గోపు మధు,గుడిసె దేవరాజు, కృపాల్, హరిష్ గౌడ్,సాయి,బోల్లం దేవరాజ్,ఎండి వకిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ముంపు..ప్రకృతి వైపరీత్యం కాదు, మానవ తప్పిదమే!?

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్**

**విశ్లేషణ 9848559863**



**నిర్మల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు పట్టణాన్ని అతలాకుతలం చేశాయి. ఏనాడూ లేనంతగా రోడ్లు, ఇళ్లు జలమయమయ్యాయి. ఈ ముంపును కేవలం ప్రకృతి వైపరీత్యంగా చూడలేం. ఇది దశాబ్దాలుగా పేరుకుపోయిన అస్తవ్యస్తమైన ప్రణాళిక, అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల స్వార్థపూరిత నిర్ణయాల ఫలితంగా ప్రజలు అనుభవిస్తున్న కఠిన వాస్తవం. నడిబొడ్డున ఉన్న పట్టణం సముద్రాన్ని తలపించడంతో ప్రజల ఆవేదన, ఆగ్రహం కట్టలు తెంచుకున్నాయి. నిర్మల్ పట్టణం సహజంగా నీటి ప్రవాహానికి అనుకూలమైన భౌగోళిక ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఈ ప్రవాహ మార్గాలను పూర్తిగా మూసివేయడం ఈ సమస్యకు ప్రధాన కారణం. గతంలో వరద నీరు సాఫీగా వెళ్లేందుకు సహకరించిన చెరువులు, నాలాలు, కాలువలు ఇప్పుడు ఆక్రమణలకు గురయ్యాయి. చెరువుల శిఖములు, లోతట్టు ప్రాంతాలు అక్రమ లేఅవుట్లుగా మారి, పెద్ద పెద్ద భవనాలు వెలిశాయి. ఒకప్పుడు నీటిని నిల్వ చేసి, భూగర్భ జలాలను పెంచిన చెరువులు, కుంటలు ఇప్పుడు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయి. దీనిపై గతంలో ఫిర్యాదులు చేసినా, పాలకులు, అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎలాంటి చర్యలు తీసుకోలేదనేది బహిరంగ రహస్యం. ముఖ్యంగా గతంలో అధికారంలో ఉన్న నాయకుల అనుచరులే ఈ కబ్జాలకు పాల్పడటంతో, వాటిని అడ్డుకునేందుకు అధికారులు సాహసించలేక పోయారు.పట్టణంలోని జి.ఎన్.ఆర్. కాలనీ వంటి ప్రాంతాలు నీట మునుగుతాయని తెలిసినా, మున్సిపల్ ప్లానింగ్ అధికారులు లేఅవుట్లకు అనుమతి ఇవ్వడం వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే, మంచిర్యాల్ చౌరస్తా వద్ద గతంలో 20 అడుగుల వెడల్పు ఉన్న నాలాలను ఇప్పుడు 10 అడుగులకు కుదించడం, ఎన్.బి.ఆర్. కళాశాలను ఆనుకుని ఉన్న మంజులాపూర్ చెరువు కాలువను 10 అడుగుల నుండి 5 అడుగులకు తగ్గించడం, చెరువు అలుగు కూడా కబ్జాకు గురికావడంతో ముంపు సమస్య తీవ్రమైందని ప్రజలు అంటున్నారు.ఈ అస్తవ్యస్తమైన ప్రణాళికకు, అధికారుల నిర్లక్ష్యానికి తోడు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇద్దరూ ఈ అంశంపై పరస్పరం విమర్శలు చేసుకున్నారు. అయితే, సమస్య పరిష్కారానికి మాత్రం ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదు. ప్రజాప్రతినిధులు రాజకీయ లబ్ధి కోసం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తప్ప, పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశలో లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం మునిగినప్పుడు మాత్రమే సమస్యలు గుర్తుకు వస్తున్నాయని, మిగతా సమయంలో అధికారులు, పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

**నిర్మల్ ప్రజాప్రతినిధులపై ప్రజల ఆగ్రహం**

ప్రజల ఆవేదన, ఆగ్రహం ఇప్పుడు శిఖరాగ్రానికి చేరుకున్నాయి. "వరదలు వచ్చినప్పుడు మాత్రమే నాయకులు, అధికారులు పరామర్శలకు, పర్యవేక్షణలకు వస్తున్నారు. కానీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఈ పర్యటనల వల్ల మాకు ఒరిగేదేమీ లేదు" అని ప్రశ్నిస్తున్నారు. గత పదేళ్లలో పట్టణం ఎందుకు ఇలా నీట మునిగిందో పాలకులు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్మల్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకునే నాయకులు, నేడు పట్టణ ప్రజలు అనుభవిస్తున్న కష్టానికి ఎందుకు బాధ్యత వహించడం లేదని నిలదీస్తున్నారు.ఈ పరిస్థితికి ప్రధానంగా మున్సిపల్ ప్లానింగ్ అధికారులు, కబ్జాదారుల మధ్య ఉన్న అక్రమ సంబంధాలే కారణమన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారనేది నిర్మల్ ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రధాన విమర్శ. ముంపునకు శాశ్వత పరిష్కారం చూపలేని పాలకులను, అధికారులను ప్రజలు తీవ్రంగా నిలదీస్తున్నారు. నిర్మల్‌లో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కాలువలను పునరుద్ధరించి, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, ప్రతి వర్షాకాలం నిర్మల్ ప్రజలకు కన్నీటి కష్టాలను మిగిల్చి వెళ్తుంది

**నిర్మల్ ప్రజలు ఎటు వైపు.?**

నిర్మల్ పట్టణంలో వరదలకు ప్రధాన కారణం చెరువుల శిఖములు, నాలాలు, కాలువల ఆక్రమణలేనని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ కబ్జాలు పెరిగి, పట్టణం ముంపునకు గురైందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పుడు త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు ఈ సమస్యకు ఒక పరీక్షలా మారనున్నాయి. ప్రజలు తమ ఓటును డబ్బుకో, రాజకీయ నాయకుల హామీలకో కాకుండా, నిజంగా పట్టణ అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎన్నుకుంటారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. అక్రమాలకు పాల్పడిన వారు, కబ్జాదారులకు మద్దతిచ్చిన వారి వైపు మొగ్గు చూపుతారా, లేక నిర్మల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేవారిని ఎన్నుకుంటారా అనేది నిర్మల్ పట్టణ ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఈ ఎన్నికలలో ప్రజల ఓటు చైతన్యానికి, భవిష్యత్ నిర్మల్‌కు దిక్సూచిగా నిలుస్తుందని చాలామంది భావిస్తున్నారు.



# గణేష్ శోభాయాత్ర మార్గంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్





**నిర్మల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ శోభాయాత్ర సాగబోయే ప్రధాన రూట్‌ను,రహదారి మరమ్మతు పనులు,అలాగే బంగల్ పేట్ చెరువు వద్ద ఉన్న నిమజ్జన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు. శోభాయాత్ర దారిలో కాంట్రాక్టర్లు చేపడుతున్న బారికేడింగ్ పనులు, రహదారి మరమ్మతు పనులు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు బారికేడ్లు సరిగా ఏర్పాటు కావాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా,శోభాయాత్రలో భారీగా జనసమ్మర్థం ఏర్పడే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేలా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలని, పలు కీలక జంక్షన్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. కాబట్టి అక్కడ పటిష్టమైన బారికేడ్లు, లైటింగ్, డ్రౌన్ ప్రూఫ్ జాకెట్లు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**బాసర:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా భారతీయ కిసాన్ సంఘ్ ను బలోపేతం చేయాలి



**ఆగస్టు 30 తెలంగాణ సేన నిర్మల్ జిల్లా :** బాసర మండల కేంద్రంలో కీర్గుల్ (కె) గ్రామంలో పార్టీలకు అతీతంగా భారతీయ కిసాన్ సంఘ్ ను బలోపేతం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ సంఘటన్ బాసర మండల్ కార్యదర్శి మాలేగం గంగాధర్.అన్నారు. కీర్గుల్ (కె) గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులతో శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు కలిసికట్టుగా ఐక్యంగా ఉంటే రైతుల ప్రతీ సమస్య వెంటనే పరిష్కారమవుతాయని, గ్రామాల్లోని రైతులు సోయాబీన్ పంట. పత్తి. వేరుచెనుగా. ఎన్నో పంటలు ఇలాంటి సమస్యలను నిత్యం ఎదుర్కొంటున్నారన్నారు.ప్రతీ గ్రామంలో పార్టీలకు అతీతంగా భారతీయ కిసాన్ సంఘాన్ని బలోపేతం చేసేలా రైతులు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటునే దేశం బాగుంటుందని, రైతులు ఐక్యంగా పోరాటాలు చేస్తే ఏ ప్రభుత్వాలైన దిగివస్తాయాని తెలిపారు. అనంతరం హనుమాన్ టెంపుల్ వద్ద జెండా ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో . భారతీయ కిషన్ సంఘ్ గ్రామ కార్యదర్శి సిందే వినాయకరావు పటేల్ గ్రామ అధ్యక్షుడు రావుల పోతన్న . సేపూరి ముత్యం .పెద్దకప్ రమేష్. పెదకప్ యోగేష్. అగొల్ల శివన్న. అగొల్ల హనుమాన్లు . ఆగొల్ల పోతన్న. పల్లె చిన్న రాయుడు. పల్లె కిషన్. ధర్మపురి. పెద్దకప్ భోజన్న. రావుల నరేష్. పిసోల్లా బాబు. గైని గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి సందీప్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం కు చెందిన వేంపల్లి సందీప్ 22 ఆగస్టు 2025న అనారోగ్యం తో స్వర్గస్తులైనారు నేడు వారి దశాధిన కర్మ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి మనోధైర్యం ను కల్పించారు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు వారి కుటుంబానికి 18000 పద్దెనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం ను అందచేశారు సంక్షేమ పథకాల్లో భాగంగా కుటుంబానికి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్ కూరగాయల సప్లై వ్యాపారుల ఇష్టారాజ్యం

ఇమ్మడి బాబు





**నర్సంపేట తెలంగాణ సేన :** 29/8/2025 రోజున దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఎస్సీ ఎస్టీ బీసీ సోషల్ వెల్ఫేర్ లకు హాస్టళ్లకు కూరగాయలు సప్లై చేసే కాంట్రాక్టు కూరగాయల పరిశీలన చేయడం జరిగింది మరి టెండర్ కాంట్రాక్టర్లు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు చెడిపోయిన కుళ్ళిపోయిన పారబోసే ముదిరిపోయిన కూరగాయలు గతంలోని పంపడం జరుగుతుంది ఈ విషయం పలుమార్లు మేము హెచ్చరించిన వాళ్ళ మనసు మార్చుకోవడం లేదు. మరి సీజన్ వ్యాధులు సంభవిస్తానే కాబట్టి దళిత విద్యార్థులకు మంచి కూరలు సప్లై చేయాలని మరి గతంలో ఫుడ్ ఫ్రైస్ అనే విద్యార్థులు వాంతులు చేసుకున్న సందర్భాలు చాలా ఉన్నవి పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలని మేము పలుసార్లు హెచ్చరించిన కాంట్రాక్టర్లు వినడం లేదు ఇప్పటికైనా మీరు ప్రవర్తన మార్చుకొని పిల్లలకు మంచి కూరగాయలు సప్లై చేయాలని మేము గతంలో అడిగితే ఇప్పుడు ఈ టెండర్లు కలెక్టర్ మేడం మహిళలకు ఇస్తానని గత మూడు నెలలు చెప్పుకుంటూ వస్తున్నారు మహిళలకు ఇవ్వడం లేదు వీళ్ళు అదే విధంగా పంపుతున్నారు కనుక పునరుద్ధరిస్తే మేము ఆర్ సి ఓ దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించడం జరిగింది.

## తార్నాకలో ఘనంగా మహాగణపతి నవరాత్రులు



**సికింద్రాబాద్, తెలంగాణ సేన :** సికింద్రాబాద్ తార్నాక డివిజన్ నాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్కే భూపాల్ కుటుంబ సమేతంగా మహాగణపతి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, సెక్రటరీ కేశవులు మాట్లాడుతూ కాలనీవాసులు అందరూ ఒకే చోట భక్తి భావంతో మహాగణపతి వేడుకలను నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్కే భూపాల్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భక్తి సాంప్రదాయాల పరిరక్షణలో కమిటీ తీసుకున్న కృషిని కొనియాడారు.ఈ మహోత్సవంలో కమిటీ సభ్యులు, భక్తులు మహిళా లు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జి హెచ్ ఎం సి వివేకానంద పార్క్ మూతపడ్డది

ప్రైవేటు వ్యక్తిల చేతిలో తాళం చేయి, వాకింగ్ కు వచ్చే వారికి నిరాశే

జిహెచ్ఎంసి డబ్బులు వృధా





**సికింద్రాబాద్, తెలంగాణ సేన :** చిలకలగూడ డివిజన్ ఫ్రైడే మార్కెట్ సమీపంలో ఉన్న వివేకానంద పార్కు ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా మారింది. బస్తీ వాసుల ఆరోగ్య దృష్ట్యా వ్యాయామానికి అనువుగా ఉండేందుకు గత నాలుగు నెలల క్రితం జిహెచ్ఎంసి వ్యయంతో పార్కులో ఆధునిక వ్యాయామ సామాగ్రి ఏర్పాటు చేశారు. అయితే కొందరు వ్యక్తుల కారణంగా ఈ పార్కు పూర్తిగా మూసివేయబడింది. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కి వచ్చే వారు గేటుకు తాళం వేసి ఉండడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన పార్కు, వ్యాయామ సామాగ్రి ప్రజలకు ఉపయోగపడకపోవడం స్థానికుల ఆవేదనకు గురిచేస్తోంది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పార్కు తాళం ఉండటం దీనికి ప్రధాన కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విశాలమైన పార్కును ప్రజలకు అందుబాటులోకి,తీసుకురావడానికి సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గుండంపల్లి లో గులాబీ పార్టీ కి దెబ్బ !



**కొత్తగూడ తెలంగాణ సేన :** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరిక బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క ములుగు అసెంబ్లీ, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుండంపల్లి లో బిఆర్ఎస్ పార్టీ కి స్థానిక ఎన్నికల ముందు కోలుకోలేని దెబ్బ పడింది కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ %ఒ% క్లస్టర్ ఇంచార్జి వారి ఆధ్వర్యంలో నేడు గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ చేరిక వీరికి మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీలో చేరిన వారు గట్టి బాబు ( నర్సయ్య ) మాజీ సర్పంచ్ తిమ్మాపూర్.దానం నారాయణ వార్డ్ మెంబర్ గుండంపల్లి రమేష్ సీనియర్ కార్యకర్త.జాటోత్ తేజ గుండంపల్లి భూక్య నాగులు గుండంపల్లి వీరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే నిస్వార్థంగా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించిన ఘనత రేవంత్ సర్కార్ ది మాత్రమే ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి వారి భవిష్యత్ కార్యాచరణ కోసం మహిళా సంఘాలను బలోపేతం చేశారు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు.వ్యవసాయ రంగంకు దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న వడ్ల కు 500 బోనస్ వరి మద్దతు ధర నిరుపేదలకు రేషన్ నూతన కార్డులను అందించి అర్హులందరికీ సన్న బియ్యం.. అందించిన ఘనత రేవంత్ సర్కార్ ..! ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు.. ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడ లో దూసుకుపోతున్న పలు అభివృద్ధి పనులు కెసిఆర్ ఇవ్వలేనిది ప్రతి గ్రామానికి ఆనాడైనా ఈనాడైనా నిరుపేదలకు గూడు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న సంగతి విదితమే.. వ్యవసాయ రంగంతో పాటు నిరుపేద గృహాల వెలుగులను నింపుతున్న ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుందని అన్నారు ములుగు నియోజకవర్గానికి సీతక్క ఎమ్మెల్యేగా .. రాష్ట్ర కేబినెట్ మంత్రివర్యులు గా ఉంటూ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నిస్వార్థంగా సేవలను అందిస్తున్న మంత్రి సీతక్క ఉండడం మన అదృష్టం అందుకే కాంగ్రెస్ పార్టీలో సగర్వంగా చేరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.కాంగ్రెస్ పార్టీ ములుగు (అసెంబ్లీ ) జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్.( గుండంపల్లి క్లస్టర్ - కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ ) తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**ముధోల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** గత పది సంవత్సరాల బిఆర్ ఎస్ ప్రభుత్వ 10 సంవత్సర కాలంలో ఉమ్మడి ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనులపై క్యుసి విజిలెన్స్, సీబీఐ విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.ప్రభుత్వ పథకాలైన మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల మరమ్మత్తు,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో నిర్మించిన సీసీ రోడ్లు,డ్రైనేజీలు అనేక అభివృద్ధి విధులు,నిర్మించిన మొరం రోడ్లు, పీఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన వివిధ ధాన్యం నిలువ కేంద్రాలు,వచ్చిన నిధులపై ,అదేవిధంగా సిఆర్ఎఫ్, నాన్ సీఆర్ఎఫ్ కింద వేసిన మోటార్ బోర్ల గూర్చి,బాసర ట్రిపుల్ ఐటి లో జరిగిన వివిధ అభివృద్ధి పనులపై,పేదలకు సంబంధించిన అసైన్డ్ భూములపై చేసిన ఖబ్జాలపై ,బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ వివిధ అభివృద్ధి పనులపై ఆధారాలతో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నామని వీటిపై సంబంధిత శాఖ వారు త్వరలోనే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తునామన్నారు.అతి త్వరలోనే గత 10 సంవత్సర కాలంలో జరిగిన అవినీతిని బట్ట బయలు చేసి ప్రజల ముందు పెడతామనితెలిపారు.ఇట్టి విచారణను త్వరలోనే జరపకపోతే తాము పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని హెచ్చరించారు.10 నుండి 15 సంవత్సరాలుగా ఒకటే పార్టీలో కొనసాగుతున్నామని ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీ కండువా వేసుకునే నాయకులు కామని మండల అధ్యక్షులు గంగారెడ్డి అన్నారు.బిఆర్ ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిగ్గు తేల్చుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, దిగంబర్,పల్లోల నాగేష్ ,కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నాజీం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం, ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత

కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు



**రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 30 ( తెలంగాణ సేన ) :** చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.

**క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాసర మండల ప్రజలకు ఆదుకోండి

పంటలు పూర్తిగా నష్టపోయింది , బాసర మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్



**ఆగష్టు 30 తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర) :** నిర్మల్ జిల్లా బాసరలో గోదావరి నది ఉద్రిక్తంగా ప్రవహించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాసర బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు. పుట్నాల.సాయినాథ్ పటేల్ ఆరోపించారు. మండల కేంద్రంలోని గ్రామా లకు ఇప్పటివరకు రాకపోకలు లేవని అదేవిధంగా రైతుల పంటలు నీటిలో మునిగిపోయాయని అన్నారు.ఇప్పటికీ ప్రభుత్వ అధికార మంత్రులు గాని బాసరకు రాలేదని కనీసం నీట మునిగిన పంటలతో పాటు గ్రామాల వరద బాధితులకు పరామర్శించలేదని అన్నారు.వరద బాధితులకు బిజెపి పార్టీ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు.


## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్



**ముధోల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** ముధోల్:పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.ఉమ్మడి ముధోల్ మండలంలో గల చాలా గ్రామాల్లో గత 4 రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా చేతికొచ్చిన సొయా తో పాటు పత్తి,మొక్కజొన్న పంటలు పూర్తిగా నీట మునగడం తో రైతులు పూర్తిగా నష్ట పోవడం జరిగిందని తెలిపారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విన్నవించారు . అంతేకాక పలు గ్రామాల రహదారులు ధ్వంసం కావడం తో రాకపోకలు నిలిచిపోవడం జరిగింది వెంటనే రోడ్ల మరమ్మత్తులకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ళులు కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఆశ్రయం కల్పించడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇళ్లని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా సల్మాన్ హుస్సేన్



**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన వర్గల్ మండల్ తునికి ఖల్సా గ్రామానికి చెందిన సల్మాన్ హుస్సేన్ ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి జిల్లా కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేసారు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని సల్మాన్ సూచించారు.


## ముధోల్ అన్న బావు సాటే 105వ జయంతి వేడుకలు



**ముధోల్:ఆగష్టు 30:తెలంగాణ సేనా న్యూస్ :** మహారాష్ట్రలో కార్మికుల హక్కుల కోసం పోరాడిన విప్లవ కర్మయోగి డాక్టర్ సాహిత్యరత్న అన్న బావు సాటే 105వ జయంతి ఉత్సవాలు మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా జరుపుకున్నారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల కోసం ముంబై నగరంలో అహర్నిశలూ పోరాడిన డాక్టర్ సాటే సేవలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలి. బడుగు బలహీన వర్గాలకు న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు, అని పేర్కొన్నారు. డాక్టర్ సాటే 1920లో మహారాష్ట్ర రాష్ట్రంలోని సాంగ్లీ జిల్లా వాల్వే తాలూకా వాటేగావ్ గ్రామంలో జన్మించారు. ఒక మారుమూల గ్రామంనుంచి వచ్చిదేశవ్యాప్తంగా కార్మికుల తరఫున గళమెత్తిన అరుదైన నాయకుడిగా గుర్తింపు పొందారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఇలాంటి త్యాగాలు చేసిన నాయకుల సేవలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందని, వారి ఆలోచనలు కొత్త తరం వరకు చేరాలని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, విడిసి అధ్యక్షులు విఠల్,కార్యదర్శి వెంకటేష్,మాజీ సర్పంచ్ అనిల్,నాయకులు రోళ్ల రమేష్ , కోరి పోతన్న, తాటేవార్ రమేష్, మైత్రి సాయినాథ్,మోహన్ యాదవ్, జీవన్, గోవింద్ పటేల్, బతినోళ్ల సాయి, జంబుల సాయిప్రసాద్, కుమార్, సాయినాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నగర్ కాలనీలో ఘనంగా గణపతి ఉత్సవాలు

4 వ రోజు గణపతి మండపంలో విశేష పూజలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని అయ్యప్ప నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో శనివారం 4 వ రోజు వినాయక నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప నగర్ కాలనీ లోని వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మోతె వీరారెడ్డి మాట్లాడుతూ గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని అయ్యప్ప కాలనీలో దాదాపు 20 సంవత్సరాల నుండి గణపతిని ఏర్పాటు చేస్తూ కాలనీవాసులు మమేకమై వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప నగర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు కాళీ ప్రసాద్, గుజ్జేటి రామచంద్రం, మాంధాల తిరుపతిరెడ్డి, బండ్ల స్వామి, ఒగ్గు మల్లేశం, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి,సీతారం, శివకుమార్ చారి, పెద్ది ప్రభాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి రాజులు,సూర్యారావు, మల్లయ్య, జీవన్ రెడ్డ, కొట్టాల యాదగిరి, రవీందర్ రెడ్డి, యాదగిరి, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్,తేజ, కిరణ్, వంశీ, సాయికిరణ్, అభినవ్ రెడ్డి, సాయి రెడ్డి, సి హెచ్ సాయి, కే సాయి రెడ్డి మణి , నితిన్ వర్ధన్,భాను ప్రకాష్ రెడ్డి, బండారి సాయి కృష్ణ, మహిళలు చిన్నారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు హ్యాపీగా ఉంది.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



తనకు 21 ఏండ్లు ఉన్నప్పుడే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్తెలిపారు.అప్పుడే కమ్యూ నిజంచదివాననిపేర్కొన్నారు.తనకు21ఏండ్లుఉన్నప్పుడేరాజకీయఆలోచన లుమొదలుఎట్టానని ఏపీడి ప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు.అప్పుడే కమ్యూనిజంచదివాన నిపేర్కొన్నారు.విశాఖపట్నంలో జరుగు తున్నసేనతోసేనానికార్యకమంలో జన సైనికులు, వీర మహిళలతో శనివారం నాడు పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికలో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీలయ్యానని సంచలన వ్యాఖ్యలు చేశారు.2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే తెలుసని పవన్ కల్యాణ్ తెలిపారు. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. అవమానాలు పడేవాడు, ఆశలు గుండెనిండా నింపుకున్న వాడు ముందుకు వెళ్లలేడని.. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారని అన్నారు. గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. తాను మాటలు పోగేసుకుంటున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. చూడ్డానికి నేను మీకు దూరంగా ఉన్నా.. జనసేన పార్టీలో భావజాలం మన అందర్నీ దగ్గర చేసిందని జనసైనికులు, వీరమహిళలతో పవన్ కల్యాణ్ అన్నారు.పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నాజనం కోసం జనసేన నిరంతరం నిలబడుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. వచ్చే ఆవిర్భావ సభ నాటికి సంస్థాగత సైన్యం సిద్ధమవుతుందని పేర్కొన్నారు. పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నానని వెల్లడించారు. సినిమాల వల్లే తాను ఇంతమందికి చేరువయ్యాయని చెప్పారు. అక్టోబర్ నుంచి పార్టీ కేడర్తో సమావేశమవుతానని తెలిపారు. తనకు కులం, మతంతో సంబంధం లేదని వ్యాఖ్యానించారు

# ఏపీకి మరో ఐఏఎస్ కేటాయింపు.. శివశంకర్ను పంపించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్ను కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించింది. తక్షణమే శివశంకర్ను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. శివశంకర్ను ఏపీకి కేటాయించాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్ను కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించింది. తక్షణమే శివశంకర్ను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర పరిపాలన శాఖ ఆదేశించింది. శివశంకర్ను ఏపీకి కేటాయించాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.లోతేటి శివశంకర్ 2013 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆయన సొంతూరు విజయనగరం జిల్లాలోని ధర్మవరం. ఆయన హైదరాబాద్ ( రంగారెడ్డి జిల్లా పరిధి) మామగారి ఇంట్లో ఉండి సివిల్ సర్వీసెస్ చదివేవారు. యూపీఎస్సీ దరఖాస్తులో తన శాశ్వత చిరునామాగా దాన్నే పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేడర్ను నిర్ణయించేటప్పుడు చిరునామా ఆధారంగా ఆయన్ను తెలంగాణకు కేటాయించారు. దీనిపై ఆయన అప్పట్లో క్యాట్ను ఆశ్రయించారు.ఐఏఎస్కు ఎంపికైన తర్వాత యూపీఎస్సీకి, ముస్సోరిలోని లాల్బహదూర్ శాస్త్రి అకాడమీలో సమర్పించిన వివరాల్లో తాను విజయనగరం వాసిని అని, సొంత రాష్ట్రం ఏపీ అని స్పష్టంగా పేర్కొన్నానని క్యాట్కు శివశంకర్ తెలిపారు. దీన్ని ఖండేకర్ కమిటీ, డీవోపీటీలు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. శివశంకర్ పిటిషన్పై విచారణ జరిపిన క్యాట్.. ఆయన్ను ఏపీకి కేటాయిస్తూ ఫిబ్రవరి 28న తీర్పునిచ్చింది. నాలుగు వారాల్లో అమలు చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ డీఓపీటీ నుంచి స్పందన లేకపోవడంతో..మళ్లీ జూన్ 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే శివశంకర్ హైకోర్టును ఆశ్రయించగా.. ఏపీకి బదిలీ చేయాలని జూలై 3వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ శివశంకర్ను ఏపీకి కేటాయించకపోవడంతో ఇప్పుడే నేరుగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది



# సంచలన వీడియోలో ఉన్నది కోటంరెడ్డి అనుచరులేనా!



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మర్డర్ స్కెచ్కు సంబంధించిన వీడియో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. కోటంరెడ్డిని లేపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీషీటర్లు జగదీశ్, మహేశ్, వినీత్ సహా మరో నలుగురు మాట్లాడుకుంటున్న వీడియో తాజాగా బయటకొచ్చింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మర్డర్ స్కెచ్కు సంబంధించిన వీడియో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. కోటంరెడ్డిని లేపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీషీటర్లు జగదీశ్, మహేశ్, వినీత్ సహా మరో నలుగురు మాట్లాడుకుంటున్న వీడియో తాజాగా బయటకొచ్చింది. దీంతో రౌడీ షీటర్ శ్రీకాంత్, అతని ప్రియురాలు అరుణతో కలిసి వైసీపీ నాయకులు ఈ మర్డర్ ప్లాన్ చేశారని టీడీపీ నాయకులు ఆరోపించారు. కానీ ఆ వీడియోలో ఉన్న రౌడీషీటర్లు కోటంరెడ్డి బ్రదర్స్ అనుచరులే అని తెలుస్తోంది.కోటంరెడ్డి బ్రదర్స్తో జగదీశ్, మహేశ్ ఉన్న ఫొటోలు ఇప్పుడు సోషల్మీడియాలో వైరల్గా మారాయి. వీరితో పాటు టీడీపీ క్రియాశీలక నేత రూప్కుమార్ యాదవ్ అనుచరుడు వినీత్ అని తెలుస్తోంది. కాగా, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్డర్ కోసం ఐదుగురు రౌడీషీటర్లు మాట్లాడుకుంటున్నట్లు బయటకొచ్చిన వీడియోలో.. ఫుల్లుగా మద్యం తాగి జగదీశ్, మహేశ్, వినీత్లు మరో ఇద్దరితో చర్చించినట్లుగా ఆ వీడియోలో కనిపిస్తోంది. గదిలో మొత్తం ఏడుగురు ఉండగా, అందులో ఒక్కరే వీడియో తీసినట్లు తెలుస్తోంది. ఈ వీడియో ఇప్పుడు సోషల్మీడియాలో వైరల్గా మారింది. శ్రీకాంత్ ప్రియురాలు నిడిగుంట అరుణ ద్వారా జగదీశ్ పథకం రచించారని కోటంరెడ్డి వర్గీయులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు వాళ్లు కోటంరెడ్డి అనుచరులే అని తెలవడం గమనార్హం.ఈ వీడియో వైరల్ కావడంతో నెల్లూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. వీడియోలో ఉన్న అంశంపై తమ దృష్టిలో ఉందని నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. దీనిపై విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తి విషయం చెబుతామని చెప్పారు. ఇక ఈ వీడియోపై ఎమ్మెల్యే కోటంరెడ్డి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. మంత్రి పదవి కంటే కూడా తనకు తన ప్రాణాలే ముఖ్యమని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

# ప్రతిరంగం మరణ మృదంగం..

**రైతులనుంచి నేతన్నల దాకా..**

**ఆటోవాలా నుంచి బిల్డర్ల దాకా..పోలీసులకూ లేని భరోసా..**

**గురుకులాల్లో మృత్యుఘోష..**

**పెరిగిన నేరాలు ఘోరాలు..**

**అడ్డుకట్ట వేయని సర్కారు..మళ్లీ ఆత్మహత్యల తెలంగాణ!**

**కాంగ్రెస్ పాలనలో భరోసా లేదు, బలవన్మరణాలే!**


**20 నెలల్లోనే రాష్ట్రం ఆగం.. ఉమ్మడిపాలన నాటి రోజులు పునరావృతం**

**అన్ని వర్గాలను ఆవహించిన అభద్రత.. ఆగని ఆత్మహత్యల పరంపర**

**గురుకులాల ఉసురుతీస్తున్న ప్రభుత్వం.. ఎవరికీ పట్టని విద్యార్థుల గోడు**

**'ప్రజాపాలన'లో చావుకేకలు.. చూస్తూ నిలువరించలేకపోతున్న సర్కారు**

**గుండె ధైర్యాన్నిచ్చిన కేసీఆర్ పాలన.. రేవంత్ ఏలుబడిలో అంతా తలకిందులు**



20 నెలల్లోనే రాష్ట్రం ఆగం కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా భద్రంగా లేదు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, సర్పంచులు, చివరికి పోలీసుల్లోనూ అభద్రతాభావమే ఆవహించింది. 14 ఏండ్లు పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటికిరెప్పలా కాపాడారు. సబ్బండ వర్ణాల సంక్షేమంగా పదేండ్ల పాలన సాగింది. కరోనాలోనూ కేసీఆర్ సర్కారు ఇచ్చిన గుండెధైర్యం, బతుకు భరోసా యావత్ భారతం చూసింది.కానీ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో అంతా తెర్లమర్లయ్యింది. 20 నెలలుగా రాష్ట్రంలో మరణ మృదంగం మోగుతున్నది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. 20 నెల కాలంలో అన్ని రంగాల్లోనూ అభద్రతే నెలకొన్నది. నైరాశ్యం నిండిన జనం ఆత్మహత్యల పాలవుతున్నా సర్కారులో పట్టింపులేదు. రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యం అయ్యాయి. నాడు చేనేత ఆర్డర్లతో కళకళలాడిన సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారింది. ఎవరికీ పట్టని స్థితిలో గురుకులాలు.. గుక్కపట్టి ఏడుస్తున్నాయి. బిల్లులు రాక సర్పంచులు, ఉద్యోగ భద్రత లేక పోలీసులు.. ఆఖరికి హైడ్రా పుణ్యమా అని రియల్టర్లు, బిల్డర్లు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా భద్రంగా లేదు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, సర్పంచులు, చివరికి పోలీసుల్లోనూ అభద్రతాభావమే ఆవహించింది. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 600 రోజులు గడిచాయి. నాటి నుంచి గురువారం వరకు 713 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క రైతులే కాదు.. చేనేత కార్మికులు, ఆటో డైవర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, మాజీ సర్పంచులు, పోలీసులు కూడా ఊపిరి తీసుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. పెట్టుబడిసాయం అందక, రుణమాఫీకాక, గిట్టుబాటు ధర రాక, ఆరుగాలం కష్టపడి పడించిన పంటను కొనుగోలు చేసే దిక్కు లేక, నీళ్లు అందక కంటికి రెప్పలా కాపాడుకున్న పంట కండ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేక, సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందక.. రోజూ ఎక్కడో ఒకచోట, ఏదో ఒక జిల్లాలో అన్నదాతలు ఉరికొయ్యలకు వేలాడుతూనే ఉన్నారు. మళ్లీ పురుగుల మందును ఆశ్రయిస్తూ మట్టిపూలు రాలుతూనే ఉన్నాయి.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేసీఆర్ అమలుచేసిన రైతు సంక్షేమ పథకాలతో అన్నదాతలు ఆనందంగా బతికితే రేవంత్రెడ్డి పాలనలో ఆందోళనకర పరిస్థితులు వచ్చాయి. నేడు పంజాబ్ను దాటి దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించిన తెలంగాణ.. రైతులో ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తర్వాత రెండో స్థానంలో నిలిచింది. మళ్లీ ఉమ్మడి రాష్ట్రం నాటి దారుణమైన పరిస్థితులను రైతులు చవిచూడాల్సి వస్తున్నది. ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ సర్కారు అమలు చేయకపోవడంతో భరోసా కరువై రైతు ఆత్మహత్యలు రోజురోజుకూ నమోదవుతున్నాయి. రేవంత్రెడ్డి 600 రోజుల పాలనలో ఇప్పటి వరకు (ఆగస్టు 29) 713 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో 692 మంది పురుషులు, 21 మంది మహిళా రైతులు ఉన్నారు. ముఖ్యంగా మూడు జిల్లాలో అత్యధికంగా రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. మెదక్లో 96 మంది, ఆదిలాబాద్లో 66, సిద్దిపేట జిల్లాలో 48 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు

**ఉరితాళ్లు పేనుతున్న నేతన్నలు**

రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత వస్త్ర పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. వారికి ఉపాధికి మరింత తోడ్పాటునందించి భరోసా ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కారు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నది. రాష్ట్రంలో 2023, డిసెంబర్ 9 నుంచి 2025, ఆగస్టు 28 వరకు 45 మంది నేతన్నలు ఆతహత్య చేసుకోవడమే పడుతున్నారు. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాల్లో 50 శాతం ప్రభుత్వం కొనుగోలు చేసి వారి ఉపాధికి భరోసా కల్పించాల్సి ఉన్నా ప్రభుత్వం ఆ దిశగా చొరవ చూపడం లేదనే విమర్శలొస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నేతన్నలకు భరోసా కల్పించి వారిలో ఆత్మస్థయిర్యం పెంచాలని నేత కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**భారీగా పెరిగిన క్రైమ్ రేట్ బీ తీవ్రమైన నేరాల్లో 22.53 శాతం పెరుగుదల**

: 20 నెలల్లోనే రాష్ట్రంలో క్రైమ్రేట్ భారీగా పెరిగింది. రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం, తక్షణం ఆదేశాలు ఇవ్వకపోవడం, శాంతి భద్రతలను పర్యవేక్షించే హోంమంత్రి లేకపోవడంతో నేరాలు దారుణంగా పెరుగుతున్నాయి. నిత్యం హత్యలు, రేప్లు, కిడ్నాప్లు, దోపిడీ కేసులు నమోదవుతున్నాయి. రోజూ 9 రేప్ కేసులు రికార్డవుతున్నాయి. మూడు హత్యలు, ఐదు కిడ్నాప్లు జరుగుతున్నాయి. తీవ్రమైన నేరాల శాతం నిరుడుకంటే ఈ ఏడాది అత్యధికంగా 22.53 శాతం పెరిగింది. దొంగతనాలు, దారిదోపిడీలు, దోపిడీలు, రాత్రివేళ చోరీలు ప్రతిరోజూ 78 చొప్పున నమోదయ్యాయి. 100పైగా చీటింగ్ కేసులు రికార్డవుతున్నాయి. అన్ని నేరాలు కలిపి 10 శాతం క్రైమ్ రేట్ నమోదు కాగా త్రీవమైన నేరాలు 22.53 శాతం పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. రాష్ట్రంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు దారుణంగా పెరిగాయి. గతంతో పోల్చితే మహిళల హత్యలు 13.15 శాతం అధికమయ్యాయి. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులు 363 పెరిగాయి. రేప్ కేసులు 2945 (28.94%) నమోదయ్యాయి. నిరుడు ఎస్సీ, ఎస్టీలపై 1,877 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 11 నెలల్లోనే 2,257 (20.24 శాతం) కేసులు నమోదయ్యాయి. ఈ బాధితుల్లో 18 ఏండ్ల లోపు వారు 1251 మంది ఉండగా 18 ఏండ్లు పైబడిన వారు 274 మంది ఉన్నారు. మొత్తం కేసుల్లో క్రైమ్ రేట్ 9.87శాతంగా నమోదైంది. 2023లో నమోదైన మొత్తం కేసుల్లో 39,371 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ఈ ఏడాది మాత్రం కేవలం 28,477 కేసుల్లో మాత్రమే (-27.67శాతం) శిక్షల రేటు నమోదైంది

# భ్రమరాంబ మల్లికార్జునుల ఊయలసేవ.. సుబ్రహ్మణ్యస్వామికి విశేష అభిషేకం..



లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారల ఊయలసేవను ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలానక్షత్రం రోజుల్లో ఊయల సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారల ఊయలసేవను ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలానక్షత్రం రోజుల్లో ఊయల సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కార్యక్రమంలో భాగంగా మొదట అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమంగా నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించారు. చివరగా ఊయలసేవ నిర్వహించారు. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించారు.షష్ఠి తిథి సందర్భంగా శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం, కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజుల్లో విశేష అభిషేకం, పూజాధికారులు దేవస్థానం సేవ (సర్కారీసేవగా) నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయని.. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయని.. సంతానం కోసం పూజలు చేసేవారికి సంతానభాగ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోందని పండితులు తెలిపారు. అభిషేకానికి దేశం సంకల్పం పఠించారు. కార్యక్రమం ఆటంకాలు లేకుండా జరుగాలని మహాగణపతి పూజ చేశారు. చివరిగా స్వామివారికి అభిషేకం, అర్చనల తర్వాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు పఠించారు. అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

# ఓంఎసీ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మికి



# ఊరట.. ఆ పిటిషన్పై స్టే!

ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి ఊరట లభించింది. అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మీ పేరును తొలగించడం కుదరదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి ఊరట లభించింది. అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మీ పేరును తొలగించడం కుదరదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.బులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగిస్తూ తెలంగాణ హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కేసులో మరోసారి వాదనలు విని నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. సుప్రీం ఆదేశాలతో జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్తో కూడిన ద్విసభ్య ధర్మాసనం వాదనల అనంతరం తీర్పు వెలువరించింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.

# సెప్టెంబర్ 3న మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్.. ఇక మళ్లీ వర్షాలే!



ఉత్తర బంగాళాఖాతంలో సెప్టెంబర్ 3వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు ఉత్తర బంగాళాఖాతంలో సెప్టెంబర్ 3వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత అది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల మీదుగా సెప్టెంబర్ 5వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని దీని హెచ్చరించింది. అలాగే సెప్టెంబర్ రెండో వారంలో వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. కాగా, అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది.రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాగా, శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 42.2 అడుగులు ఉందని ఆయన తెలిపారు. ధవళేశ్వరం వద్ద ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 7.58 లక్షల క్యూసెక్కుల ఉందని పేర్కొన్నారు. రేపటిలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని చెప్పారు. కృష్ణానది వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 3,08,838 క్యూసెక్కులు ఉందని తెలిపారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ పరివాహక లోతట్టు ప్రాంత గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాగులు, కాల్వలు దాటే ప్రయత్నం చేయరాదని చెప్పారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 31 - 08 - 2025

# బీట్ రూట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత మోతాదులో తాగాలి..? ఏ సమయంలో తాగితే మంచిది..?



బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బీట్‌రూట్‌ను నేరుగా తినడం ఇష్టం లేకపోతే దాన్ని జ్యూస్‌గా చేసుకుని రోజూ తాగవచ్చు. రోజూ కనీసం 100 ఎంఎల్ మోతాదులో బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చాలు, అనేక లాభాలు కలుగుతాయి. బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధుల నుంచి బయట పడతారు.గుండె ఆరోగ్యానికి..బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి నైట్రేట్స్ లభించి మన శరీరంలో అవి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బీట్ రూట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే నైట్రేట్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి మన శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారికి, వ్యాయామం చేసే వారికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరానికి మళ్లీ చురుకుదనం వస్తుంది. మళ్లీ ఎలాంటి అలసట లేకుండా పని చేయగలుగుతారు.ుగర్ సమస్యకు..బీట్ రూట్‌లో బీటాలెయిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ జ్యూస్‌ను తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. బీట్ రూట్‌లో అధికంగా ఉండే బీటాలెయిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు.ఏ సమయంలో తాగాలి..?బీట్ రూట్‌లో ఉండే బీటాలెయిన్ అనే సమ్మేళనం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ చేసేవారు తమ పనులకు ఒక గంట ముందు ఈ జ్యూస్‌ను తాగితే మేలు జరుగుతుంది. బీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజుకు 200 ఎంఎల్ వరకు తాగవచ్చు. కానీ బీట్ రూట్ జ్యూస్‌ను అధికంగా సేవిస్తే విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక అలాంటి వారు ఈ జ్యూస్‌కు దూరంగా ఉండాలి. బీపీ ఉన్నవారు ఉదయం ఈ జ్యూస్‌ను సేవించాలి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు

# ఎండు కొబ్బరిని తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

రోజూ ఎంత మోతాదులో తినాలంటే..? ఎండు కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో కూరలు చక్కని రుచి, రంగును కలిగి ఉంటాయి. ఎండు కొబ్బరిని స్వీట్ల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరితో తయారు చేసే స్వీట్లు ఎంతో రుచిగా ఉంటాయి. %ణతీఎ జశీఎశీఅబ్% ఎ ఎండు కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో కూరలు చక్కని రుచి, రంగును కలిగి ఉంటాయి. ఎండు కొబ్బరిని స్వీట్ల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరితో తయారు చేసే స్వీట్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఎండు కొబ్బరిలో అనేక ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ కొబ్బరిలో ఫైబర్, మినరల్స్ కూడా ఉంటాయి. దీని వల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. ఎండు కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ ఎండు కొబ్బరిని నేరుగా కూడా తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. ఎండు కొబ్బరిని తినడం వల్ల అందులో ఉండే లారిక్ యాసిడ్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంద్ణిఎండు కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రోజూ మనకు కావల్సిన ఫైబర్ సులభంగా లభిస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఎండు కొబ్బరి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండుకొబ్బరిలో ఉండే ఎంసీటీలు లివర్‌లో శక్తిగా మార్చబడతాయి. కనుక దీన్ని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు, అథ్లెట్లకు మేలు జరుగుతుంది. ఎంత పనిచేసినా అలసట, నీరసం రావు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎండు కొబ్బరిలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెటబాలిజం పెరిగేలా చేస్తుంది.



**రక్తం వృద్ధి చెందేందుకు..**

ఎండు కొబ్బరిలో అధికంగా ఉండే కాపర్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్త కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎండు కొబ్బరిలో ఉండే ఐరన్ మనల్ని ఉల్లాసంగా మార్చి ఉత్తేజంగా ఉండేలా చేస్తుంది. నీరసం, అలసటను తగ్గిస్తుంది. ఎండు కొబ్బరిలో సమృద్ధిగా ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా ఎండు కొబ్బరిని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**ఎంత తినాలి..?**

ఎండు కొబ్బరి ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని రోజూ అంటే 15 నుంచి 30 గ్రాముల మేర తినవచ్చు. దీన్ని బెల్లంతో కలిపి తింటే ఇంకా మంచిది. దీని వల్ల పోషకాలను అధికంగా పొందవచ్చు. తురిమిన ఎండుకొబ్బరిలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. కనుక ఎండు కొబ్బరిని తినదలిస్తే నేరుగా తింటేనే మంచిది. ఎండు కొబ్బరిలో శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం మనకు రోజుకు లభించే క్యాలరీల్లో 5 శాతం వరకు క్యాలరీలు మాత్రమే శాచురేటెడ్ కొవ్వుల ద్వారా లభించాలి. కనుక కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే ఎండు కొబ్బరిని తినాల్సి ఉంటుంది. ఎండు కొబ్బరిని ఎట్టి పరిస్థితిలోనూ చక్కెరతో కలిపి తినకూడదు

# జీలకర్ర నీళ్లను రోజూ పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలక్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**కొవ్వు కరిగి బరువు తగ్గుతారు..**

జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ నీళ్లను తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**ఎవరు తాగకూడదు..?**

జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఇక జీలకర్ర నీళ్లను మరీ అతిగా తాగకూడదు. ఒక కప్పు మోతాదులోనే సేవించాలి. లేదంటే కడుపులో మంట వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా ఈ నీళ్లను తాగకూడదు

# మొక్కజొన్నతో గుండెకు మేలు.. ఇంకా ఎన్ని లాభాలో..! వానాకాలం



వర్షం పడుతుంటే మొక్కజొన్న కంకులు కాల్చుకొని వేడివేడిగా తినాలనిపిస్తుంది. అలా తింటుంటే ఆ మజానే వేరు. మొక్కజొన్న కంకులు రుచిగా ఉండటమే కాదు, ఎన్నో పోషకాలను కూడా అందిస్తాయి. మొక్కజొన్న గింజల్లో నీటిలో కరగని పీచుపుష్కలంగా ఉంటుంది. అందుకే అవి ఆలస్యంగా జీర్ణమవుతాయి. వర్షం పడుతుంటే మొక్కజొన కంకులు కాల్చుకొని వేడివేడిగా తినాలనిపిస్తుంది. అలా తింటుంటే ఆ మజానే వేరు. మొక్కజొన్న కంకులు రుచిగా ఉండటమే కాదు, ఎన్నో పోషకాలను కూడా అందిస్తాయి. మొక్కజొన్న గింజల్లో నీటిలో కరగని పీచు పుష్కలంగా ఉంటుంది. అందుకే అవి ఆలస్యంగా జీర్ణమవుతాయి. ఫలితంగా రక్తంలో గ్లూకోజు కూడా నెమ్మదిగా కలుస్తుంది. మొక్కజొన్న కంకులను కాల్చుకుని, ఉడికించి, పచ్చిగా ఎలాగైనా తినొచ్చు. కార్న్ ఫ్లేక్స్, పాప్‌కార్న్ రూపంలోనూ వీటిని లాగించేయొచ్చు. మరి మొక్కజొన్నలతో ఒనగూరే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..

**జీర్ణక్రియకు తోడ్పాటు**

మొక్కజొన్నలో కరగని పీచు దండిగా ఉంటుంది. అది మలబద్ధకాన్ని నివారిస్తుంది. గింజల లోపలి పలుకుల్లో ముఖ్యమైన పోషకాలు, విటమిన్లు, పీచు ఉంటాయి. వీటిని శరీరం బాగా జీర్ణం చగింజలను ఎక్కువగా తిన్నప్పుడు పొట్ట ఉబ్బినట్టు అనిపిస్తుంటుంది. మొక్కజొన్నలోని ఈ పీచు ప్రీ బయాటిక్‌గా పనిచేసి పేగుల్లో మంచి బ్యాక్టీరియా ఎదగటానికి తోడ్పడుతుంది. పేగుల్లోని బ్యాక్టీరియా మొక్కజొన్నను షార్ట్ చెయిన్ కొవ్వు ఆమ్లాలుగా మారుస్తుంది. ఇది పెద్దపేగు క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది.

**కంటి ఆరోగ్యానికి**

ఒక్క మొక్కజొన్న పొత్తులోని గింజల్లో సుమారు 900 మైక్రోగ్రాముల యాంటీ ఆక్సిడెంట్లు (ల్యుటీన్, జియాగ్జాంతీన్) ఉంటాయి. ఇవి చూపు మెరుగుపడటానికి, కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తున్నట్టు ఒక అధ్యయనం తెలిపింది. దీర్ఘకాల వాపు, గుండెజబ్బు, క్యాన్సర్ల వంటి వాటికి దారితీసే విశృంఖల కణాల బారి నుంచి యాంటీ ఆక్సిడెంట్లు కాపాడతాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయటానికి తోడ్పడతాయి. వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటంలోనూ సాయం తోడ్పడుతాయి.

## పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? రోజూ కచ్చితంగా తినాల్సిందే.. ఎందుకంటే..?



క్యాబేజీని సాధారణంగా చాలా మంది అంత ఇష్టంగా తినరు. దీని నుంచి వచ్చే వాసన కొందరిలో వికారాన్ని కలగజేస్తుంది. కనుక క్యాబేజీ అంటే పెద్దగా ఇష్టపడరు. కొందరు దీంతో వేపుడు, పప్పు, పచ్చడి చేసుకుంటారు. క్యాబేజీని సాధారణంగా చాలా మంది అంత ఇష్టంగా తినరు. దీని నుంచి వచ్చే వాసన కొందరిలో వికారాన్ని కలగజేస్తుంది. కనుక క్యాబేజీ అంటే పెద్దగా ఇష్టపడరు. కొందరు దీంతో వేపుడు, పప్పు, పచ్చడి చేసుకుంటారు. అయితే క్యాబేజీలో ఎన్నో రకాలు ఉన్నాయి. వాటిల్లో ఆకుపచ్చ క్యాబేజీ, పర్పుల్ క్యాబేజీలను మనం ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. సాధారణంగా చాలా మంది ఆకుపచ్చ క్యాబేజీ తింటారు. కానీ పర్పుల్ కలర్ క్యాబేజీని తినడం వల్ల కూడా ఎన్నో లాభాలను పొందవచ్చు. పర్పుల్ కలర్ క్యాబేజీని రెడ్ క్యాబేజీ అని కూడా పిలుస్తారు. ఇది బ్రస్సికా జాతికి చెందినది. బ్రోకలీ, కాలిఫ్లవర్ లు కూడా ఇదే జాతికి చెందుతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో అధిక మొత్తంలో ఆంథో సయనిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే పర్పుల్ కలర్ క్యాబేజీ ఆ రంగులో ఉంటుంది. ఇక దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**గుండె జబ్బులు రాకుండా..**

పర్పుల్ కలర్ క్యాబేజీని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో ఉంటాయి. ఆంథోసయనిన్స్ ఇందులో అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఫ్లేవనాయిడ్స్ జాతికి చెందుతుంది. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా చూస్తుంది. ఈ క్యాబేజీలో విటమిన్ సి, కెరోటినాయిడ్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి దాదాపుగా లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

ఈ క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే ఆంథో సయనిన్స్ కారణంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్తనాళాల వాపులు తగ్గిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్యాబేజీలో ఉండే పొటాషియం బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ క్యాబేజీలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు, ఆర్థరైటిస్ రాకుండా చూస్తుంది. ఇందులో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులను తగ్గిస్తాయి.

**ఎలా తినాలి..?**

పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ కె, క్యాల్షియం, మెగ్నిషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ రాకుండా చూస్తాయి. ఈ క్యాబేజీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు క్యాన్సర్ రాకుండా చూస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఇక పర్పుల్ రంగు క్యాబేజీని ఉడికించాల్సిన పనిలేదు. నేరుగా అలాగే తినవచ్చు. కానీ బాగా శుభ్రం చేసి తినాలి. దీన్ని నేరుగా తినలేమని అనుకుంటే తురుం లాగా పట్టి సలాడ్స్, ఇతర ఆహారాల్లో కలిపి తినవచ్చు. పచ్చిగా తినలేమని అనుకునేవారు ఈ క్యాబేజీతో సూప్ తయారు చేసి తాగవచ్చు. లేదా పెనంపై కాస్త వేయించి తినవచ్చు. ఈ విధంగా పర్పుల్ రంగు క్యాబేజీని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు

## నిద్రించేటప్పుడు ఎడమ వైపు తిరిగి పడుకోవాలా..? కుడి వైపు తిరిగి పడుకుంటే ఏమవుతుంది..?



రాత్రి పూట నిద్రించేటప్పుడు చాలా మంది వివిధ రకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. కొందరు కేవలం వెల్లకిలా మాత్రమే పడుకుంటారు. కొందరు బోర్లా పడుకుంటారు. కొందరు మాత్రం ఏదైనా ఒక వైపు తిరిగి మాత్రమే నిద్రిస్తారు. రాత్రి పూట నిద్రించేటప్పుడు చాలా మంది వివిధ రకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. కొందరు కేవలం వెల్లకిలా మాత్రమే పడుకుంటారు. కొందరు బోర్లా పడుకుంటారు. కొందరు మాత్రం ఏదైనా ఒక వైపు తిరిగి మాత్రమే నిద్రిస్తారు. అయితే రాత్రి పూట కేవలం ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలని, అలా నిద్రిస్తేనే మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఆయుర్వేద కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటుంది. అయితే ఇందులో నిజం ఎంత ఉంది..? రాత్రి పూట ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా..? కుడి వైపు తిరిగి నిద్రిస్తే ఏమవుతుంది..? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎడమ వైపు తిరిగి నిద్రించడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే..**

ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే జీర్ణాశయం, క్లోమగ్రంథి అదే వైపు ఉంటాయి కనుక గురుత్వాకర్షణ శక్తి వల్ల జీర్ణక్రియ మరింత వేగంగా కొనసాగుతుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణాశయం నుంచి పేగుల్లోకి కదులుతుంది. దీంతో అజీర్తి, కడుపు ఉబ్బరం, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గుతాయి. గ్యాస్ట్రో ఎసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ అనే సమస్య ఉన్నవారు కచ్చితంగా ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే దీని వల్ల ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం ఆహారనాళం కింద ఉంటుంది. దీని వల్ల జీర్ణాశయంలోని ఆమ్లాలు తిరిగి ఆహారనాళంలోకి రాకుండా ఉంటాయి. దీంతో నుంచి ఉపశమనం లభిస్తుంది. మాటి మాటికీ ఆహారం వల్ల త్రేన్పులు రాకుండా ఉంటాయి

**గుండె ఆరోగ్యానికి..**

మన శరీరంలోని అతిపెద్ద రక్తనాళం అయిన అరోటా గుండెకు ఎడమ వైపు ఉంటుంది. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే గురుత్వాకర్షణ శక్తి వల్ల శరీరానికి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండెపై పడే భారం తగ్గుతుంది. అలాగే లింఫ్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. గర్భంతో ఉన్న మహిళలు ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీని వల్ల గర్భంలో ఉన్న శిశువు భంగిమ సరిగ్గా ఉంటుంది. శిశువుకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. లివర్‌పై పడే భారం తగ్గుతుంది. తీవ్రమైన వెన్ను నొప్పి సమస్య ఉన్నవారు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే వెన్నెముకపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగుపడి వెన్ను నొప్పి తగ్గుతుంది.కుడి వైపు తిరిగితే..

అయితే ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా.. కుడి వైపు తిరిగి నిద్రించకూడదా.. మాకు కుడివైపు మాత్రమే బాగా అలవాటు ఉంది అనుకునేవారు తమ సౌకర్యానికి అనుగుణంగా నిద్రించవచ్చు. కుడి వైపు నిద్రించడం వల్ల ఎలాంటి హాని జరగదు. కానీ %+జు=ణ% సమస్య ఉన్నవారు, గుండె ఆరోగ్యం కోసం, గర్భిణీలు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తేనే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సౌకర్యం కన్నా ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యమని వారు అంటున్నారు. ఇక కుడి వైపు నిద్రించడం అలవాటు అయిన వారు అంత త్వరగా ఎడమ వైపును మార్చుకోలేరు. కానీ అలాంటి వారు కొన్ని రోజులు కష్టపడితే ఎడమ వైపు తిరిగి నిద్రించడం పెద్ద కష్టమేమీ కాదు. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
ఆదివారం 31 - 08 - 2025

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు



వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. ముంబై, ఆగస్టు 29 : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. వారంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 270.92 పాయింట్లు కోల్పోయి 79,809.65 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 74.05 పాయింట్లు కోల్పోయి 24,426.85 వద్ద ముగిసిందిమహీంద్రా అండ్ మహీంద్రా షేరు 2.96 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.21 శాతం నష్టపోయింది.దీంతోపాటు ఇన్ఫోసిస్ 2 శాతం, ఎన్‌టీపీసీ, టాటా మోటర్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, నష్టపోయాయి.కానీ, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, లార్సెన్ అండ్ టుబ్రో, కొటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి.రంగాలవారీగా చూస్తే రియల్టీ 1.33 శాతం నష్టపోగా, ఎనర్జీ 1.01 శాతం, ఐటీ, వాహన, ఆయిల్ అండ్ గ్యాస్, సర్వీసెస్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించలేదు. కానీ, ఎఫ్‌ఎంసీసీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.11 లక్షల కోట్లు ఆవిరిదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోతున్నది. వరుసగా మూడు రోజుల్లో మదుపరులు రూ.11 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.11,21,459.36 కోట్లు కరిగిపోయి రూ.4,43,65, 504.08 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి.

దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు' గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. వారంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 270.92 పాయింట్లు కోల్పోయి 79,809.65 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 74.05 పాయింట్లు కోల్పోయి 24,426.85 వద్ద ముగిసింది.మహీంద్రా అండ్ మహీంద్రా షేరు 2.96 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.21 శాతం నష్టపోయింది.దీంతోపాటు ఇన్ఫోసిస్ 2 శాతం, ఎన్‌టీపీసీ, టాటా మోటర్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, నష్టపోయాయి.కానీ, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, లార్సెన్ అండ్ టుబ్రో, కొటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి.రంగాలవారీగా చూస్తే రియల్టీ 1.33 శాతం నష్టపోగా, ఎనర్జీ 1.01 శాతం, ఐటీ, వాహన, ఆయిల్ అండ్ గ్యాస్, సర్వీసెస్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించలేదు. కానీ, ఎఫ్‌ఎంసీసీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.11 లక్షల కోట్లు ఆవిరిదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోతున్నది. వరుసగా మూడు రోజుల్లో మదుపరులు రూ.11 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.11,21,459.36_ గిపోయి రూ.4,43,65, 504.08 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.



## మళ్లీ పెరిగిన బంగారం ధర.. వెండి ఒకే రోజు రూ.3వేలు జంప్..!




బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి తులం ధర రూ.1,00,400కి చేరుకుంది.బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి.

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగితులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18,000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాంప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి ప్రయోజనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది.అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్ సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఆగస్టు 27 నుంచి భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకం విధించాలన్న ట్రంప్ చర్యలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు శాంతి చర్చలలో ఏదైనా అర్థవంతమైన పురోగతిపై వ్యాపారులను సందిగ్ధంలో పడేస్తున్నాయి. మరో వైపు సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా చైనా, టర్కీ, బంగారు నిల్వలను భారీగా కొనుగోళ్లు చేయడంతో మార్కెట్‌లో ఊపు వస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.93,550 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,02,060 పలుకుతున్నది. వెండి కిలోకు రూ.1.30లక్షలుగా ఉంది

# మార్కెట్లకు అమెరికా సెగ..

81 వేల దిగువకు సెన్సెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్లకు అమెరికా సెగ గట్టిగానే తాకింది. భారత్ ఉత్పత్తులపై అదనంగా 25 శాతం ప్రతీకార సుంకాన్ని విధించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ముంబై, ఆగస్టు 26: దేశీయ స్టాక్ మార్కెట్లకు అమెరికా సెగ గట్టిగానే తాకింది. భారత్ ఉత్పత్తులపై అదనంగా 25 శాతం ప్రతీకార సుంకాన్ని విధించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ 81 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 848.37 పాయింట్లు లేదా 1.04 శాతం నష్టపోయి 80,786.54 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 255.70 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24,712.05 వద్దకు జారుకున్నది. ఇంట్రాడేలో 278 పాయింట్లు నష్టపోయింది. ఔషధ ధరలను 1,500 శాతం వరకు తగ్గించాలని ఫార్మా కంపెనీలకు ట్రంప్ సూచించడంతో ఫార్మా రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికిగురయ్యాయి.ఎదుపరుల్లోసెంటిమెంట్ నిరాశాజనకంవడ్డీరేట్లను తగ్గించాలని ఫెడరల్ రిజర్వు చైర్మన్‌పై డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తేవడం మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. దీంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా నిధులను నెలలోనే రూ.30 వేల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్న ఎఫ్ఐఐలు..మొత్తం ఈ కోట్లకుపైగానిధులనుతరలిం చుకుపోయారు. సన్‌ఫార్మా షేరు 3.40 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది.టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లురెండుశాతానికిపైగాజారు కున్నాయి. రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, బీఈఎల్, టైటాన్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, కొటక్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, ఎటర్నల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్‌షేర్లునష్టపోయాయి.కానీ హెచ్ యూఎల్, మారుతి, ఐటీసీ, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు మూడు శాతం వరకు లాభపడ్డాయి.బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.68 శాతం నష్టపోగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.34 శాతం పతనం చెందింది.రంగాలవారీగా రియల్టీ 2.24 శాతం నష్టపోగా, మెటల్ 2.10 శాతం, టెలికాం 2.04 శాతం, ఎనర్జీ 1.68 శాతం, హెల్త్‌కేర్ 1.65 శాతం, యుటిలిటీ 1.61 శాతం, ఇండస్ట్రియల్స్ 1.59 శాతం, పవర్ 1.53 శాతం చొప్పున పడిపోయాయి. కేవలం ఎఫ్‌ఎంసీజీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.5.41 లక్షల కోట్లు ఆవిరిస్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయాయి. సెన్సెక్స్ ఒక్క శాతానికి పైగా నష్టపోవడంతో మదుపరులు రూ.5 లక్షల కోట్లకు పైగా సంపద కర్పూరంలా కరిగిపోయింది. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.5,41,542.83 కోట్లు కరిగిపోయి రూ.4, 49,45,420.62 కోట్లు (5.12 ట్రిలియన్ డాలర్లు) కు పడిపోయింది



## మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు.. కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే.భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది.యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు

# ఐఎంఎఫ్ ఈడీగా ఉర్జిత్ పటేల్



అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30న అప్పటిదాకా ఈ హోదాలో పనిచేసిన కేవీ సుబ్రమణ్యన్‌కు మోదీ సర్కారు ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30న అప్పటిదాకా ఈ హోదాలో పనిచేసిన కేవీ సుబ్రమణ్యన్‌కు మోదీ సర్కారు ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే. నిజానికి ఆయన పదవీకాలం మూడేట్కండ్లైనా 6 నెలల ముందే తొలగించారు. అప్పట్నుంచి ఐఎంఎఫ్‌లో భారత్ తరఫున ఈడీ పోస్టు ఖాళీగానే ఉంటుండగా, దాన్ని పటేల్‌తో భర్తీ చేశారిప్పుడు.ఈ మేరకు క్యాబినెట్ నియామకాల కమిటీ అనుమతుల్ని ఇచ్చింది. మూడేండ్లు లేదా తదుపరి ఆదేశాలు వచ్చేదాకా ఈ నియామకం అమల్లో ఉంటుందని గురువారం విడుదల చేసిన ఓ అధికారిక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డులో 25 మంది ఈడీలుంటారు. సభ్య దేశాలు లేదా ఆయా దేశాలతో కూడిన గ్రూపులు వీరిని ఎన్నుకుంటాయి. ఇదిలావుంటే ఇంతకుముందు ఏఐఐబీ పెట్టుబడి కార్యకలాపాల ఉపాధ్యక్షుడిగా ఉర్జిత్ పటేల్ పనిచేశారు. అయితే నిరుడు జనవరిలో కుటుంబ ఆరోగ్య సంబంధిత సమస్యల దృష్ట్యా రాజీనామా చేశారు

# బంగారం భగ.. భగ




బంగారం భగ భగమండుతున్నది. ఇప్పటికే చారిత్రక గరిష్ఠ స్థాయికి దూసుకుపోయిన విలువైన లోహాల ధర మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహానికి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రూపాయి గింగిరాలు కొట్టడంతో బంగారం మరో రికార్డు స్థాయికి చేరుకున్నది. రికార్డుస్థాయి పలికిన తులం ధర రూ.2,100 పెరిగి రూ.1,03,670కి చేరుకున్న విలువ బంగారం భగ భగమండుతున్నది. ఇప్పటికే చారిత్రక గరిష్ఠ స్థాయికి దూసుకుపోయిన విలువైన లోహాల ధర మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహానికి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రూపాయి గింగిరాలు కొట్టడంతో బంగారం మరో రికార్డు స్థాయికి చేరుకున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర శుక్రవారం ఒకేరోజు రూ.2,100 ఎగబాకి రూ.1,03,670 పలికింది. ఒకేరోజు ఇంతటి భారీ స్థాయిలో పెరిగిన స్థాయిలో ఇది కూడా ఒకటని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర గురువారం రూ.1,01,570గా ఉన్న విషయం తెలిసిందే.వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శుక్రవారం రూ.2 వేల పైకి ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్నదని బులియన్ వర్తకులు వెల్లడించారు. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బం గారం ధర కూడా అంతే స్థాయిలో పెరిగి రూ.1,03,000గా నమోదైంది. ఈ నెల మొదట్లో గోల్డ్ ధర రికార్డు స్థాయిలో రూ. 3,600 పెరిగిన విష యం తెలిసిందే. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 88 మార్క్‌కి చేరుకోవడం పుత్తడికి పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మొత్తంమీద ఈ వారంలో బంగారం ధర రూ.3,300 లేదా 3.29 శాతం ఎగబాకింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం గోల్డ్ ధర రూ.710 అధికమై రూ.1,03, 310 పలికింది. అలాగే 22 క్యారెట్ ధర రూ.650 ఎగబాకి రూ.94,700గా నమోదైంది.గ్గిన వెండిబంగారం ఒకవైపు పరుగులు పెడుతుంటే వెండి మాత్రం భారీగా తగ్గింది. రికార్డు స్థాయికి చేరుకున్న ధరల కారణంగా పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి రూ.1,000 తగ్గి రూ.1,19,000కి పరిమితమైంది

# రూపీ ఏ 88.09.. ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ విలువ :



రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగైపోయినైట్టెంది. డాలర్‌తో పోల్చితే మరో 51 పైసలు పతనంముంబై, రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగైపోయినైట్టెంది. ఇక ఒకానొక దశలోనైతే 88.33 వద్దకు క్షీణించడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 10న 87.95 స్థాయికి పడిపోగా.. మళ్లీ ఇప్పుడే అంతకంటే ఎక్కువగా దిగజారింది. అయితే ట్రంప్ టారిఫ్‌లు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న ఉత్కంఠ, దేశం నుంచి తరలిపోతున్న విదేశీ కరెన్సీ నిధులు.. ఇవన్నీ కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.దిగుమతులు భారంఅసలే ట్రంప్ టారిఫ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారత్‌ను.. రూపాయి విలువ పతనం మరింతగా కుంగదీస్తున్నది. దిగుమతులు ఇంకా భారం కానున్నాయి మరి. దీంతో ద్రవ్యోల్బణం భయాలు వెంటాడుతున్నాయి. చివరకు దేశ ఆర్థిక వృద్ధిరేటు బలహీనపడేలా పరిస్థితులు వెళ్తున్నాయి.ఫారెక్స్ నిల్వలు డౌన్‌దేశంలోని ఫారెక్స్ నిల్వలు మరింత క్షీణించాయి. ఈ నెల 22తో ముగిసిన వారంలో 4.386 బిలియన్ డాలర్లు పడిపోయాయి. దీంతో 690.72 బిలియన్ డాలర్లకు భారత్‌లో డాలర్ నిల్వలు దిగజారినట్టు ఆర్బీఐ శుక్రవారం తెలిపింది.






# 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్.. దేశాన్ని ఏకం చేసిన గర్జన

'మహావతార్ నరసింహ' కలెక్షన్స్ పరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించింది. సినిమా రిలీజై ఆరు వారాలు పూర్తి అయినప్పటికీ కొన్నిచోట్ల హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతుంది. దీంతో ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. 'మహావతార్ నరసింహ' చిత్రం రూ. 300 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిపోయింది. ఇండియా బిగ్గెస్ట్ యానిమేటెడ్ చిత్రంగా నిలిచిందంటూ నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్ ప్రకటించింది. దేశాన్ని ఏకం చేసిన నరసింహ గర్జన అంటూ పేర్కొంది. శ్విన్ కుమార్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి అల్లు అరవింద్ విడుదల చేశారు. కేవలం తెలుగులోకే రూ. 47 కోట్ల నెట్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది.


# వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. 'మోగ్లీ' గ్లింప్స్




రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ' తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ 'మోగ్లీ' ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం



కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.

# బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే 'ఓదెల 2'తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్' కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపోందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పోరెట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332